ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

శనివారం 11, జులై 2026 16 పేజీలు





తెలంగాణలో 182కు, ఎమ్మెల్యే స్థానాలు 26కు ఎంపీ స్థానాలు పెరుగుతాయి

పాపాల భైరవుడిని ఫామ్ హౌస్‌లో బంధించాం

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుండి బీఆర్ఎస్ కనుమరుగు

# రాముడిపై ఆన.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## 117 ఎమ్మెల్యే, 20 ఎంపీ సీట్లను గెలుచుకుంటాం









2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణలో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, భద్రాచలం రాముడిపై ఆనా యేసి చెబుతున్నానని కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇక కాస్కో అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 ఎంపీ స్థానాలు 26 కు, 117 ఉన్న ఎమ్మెల్యే స్థానాలు 182 కు పెరుగుతాయని 182 ఎమ్మెల్యే స్థానాలలో కాంగ్రెస్ పార్టీ 117 సీట్లు గెలుచుకొని అధికారం చేపడుతుందని ఇది భద్రాచలం రాముడిపై ఒ ట్టేసి చెబుతున్నానని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా చింతకాని మండలం ,జగన్నాధపురం గ్రామం , మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

బీజెపితో చీకటి ఒప్పందం చేసుకుంటున్న హరీష్ రావు.. కాదంటే రాముడిపై ఒట్టేయాలని సవాల్

30నెలల్లో రైతుల కోసం లక్షా 70 వేల కోట్లు ఖర్చు

కరెంట్ అంటేనే కాంగ్రెస్....

కరెంటు కాంగ్రెస్ పేటెంట్

కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేస్తే భద్రాచలంతో సహా 44 గ్రామాలు కనుమరుగవుతాయి

రాబోయే కురుక్షేత్రంలో కాంగ్రెస్ దే విజయం

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం

జగన్నాధపురం గ్రామంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

# దారులన్నీ రైతు ఆశీర్వాద సభ వైపే

### పెద్ద ఎత్తున తరలిన రైతులు, మహిళలు



ఆర్టీసీ బస్సులు, వాహనాలతో ట్రాఫిక్ జామ్

ట్రాఫిక్ నియంత్రణలో శ్రమించిన పోలీసులు

సభ సక్సెస్‌తో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

చింతకాని /మధిర జూలై 10 ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం జగన్నాధపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ విజయవంతమైంది. ముందస్తుగా చేపట్టిన ప్రచారం నేపథ్యంలో గ్రామస్థాయిలో పట్టణ మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించారు. గత నెల 30న నిర్వహించ తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ

2వ పేజీలో...




# దమ్మపేట తహశీల్దార్ సంతకాలు ఫోర్జరీ

బతికున్న రైతుని చంపేసి "డెత్‌సర్టిఫికెట్"

బరితెగించి వారసత్వ మార్పిడి

గ్రామ పరిపాలనాధికారే సూత్రధారా

ఆర్ఐ ధృవీకరణా నకిలీదేనా

ఐదెకరాల మార్పిడికి రెవెన్యూ కంట్లో కారం కొట్టారా

ఇది దారుణమన్న తహశీల్దార్ నరేష్

క్రిమినల్ కేసులు పెట్టేందుకు రంగం సిద్ధం

తన పాస్‌పుస్తకాన్ని దోచేసుకున్నారని బాధితుడి ఆరోపణ

అశ్వారావుపేట/దమ్మపేట రూరల్/ప్రభాతవార్త

దమ్మపేట రెవెన్యూలో భూలావాదేవీల దారుణాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆకినేపల్లి సంక్షోభం ఓపక్కన అధికారుల్ని అతలాకుతలం చేస్తున్న పరిస్థితుల్లో.,అలానే మరో ఆరెకరాల పై చిలుకు పార్టేషన్ అనేది అసలెలా జరిగిందో యంత్రాంగానికే అంతుపట్టని గందరగోళాల మధ్యన ఇప్పుడీ ఏజన్సీ వ్యవహారం తెరమీదికొచ్చింది. నిజానికి ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ నరేష్ చార్జి తీసుకున్నాక.,అక్రమాలకు పూర్తిగా చెక్‌పెట్టడం జరిగిందని స్వయంగా ఆయనే ప్రకటించుకుంటున్నారు. బహుశా అందుకేనేమో.,నేరుగా ఫోర్జరీలకు పాల్పడి దొడ్డిదారిన పాస్‌పుస్తకాలు పొందేంతగా వ్యవస్థ బరితెగించినట్లు తాజా సంఘటన ధృవపరుస్తున్నది. ఇది చాలా ఘోరం.

2వ పేజీలో...

## రాముడుపై ఆన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి..

2023 లో జరిగిన ఎన్నికలకు ముందు తాను చెప్పినదే నిజమైందని రేవంత్ రెడ్డి అన్నారు .67 స్థానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, సిపిఐ ఒక స్థానం గెలుచుకుంటుందని తాను ఆరోజు చెప్పిన మాట ఎన్నికల ఫలితాలలో నిజమైందనినిజమైందని, రానున్న ఎన్నికల్లో కూడా తాను చెప్పేదే నిజమై తీరుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాపాల భైరవుడని ఫామ్ హౌస్ లో బంధించామని అతను బయటికి రాలేదని ,తాను అధికారంలోకి వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అవుతాడని తాను గతంలోనే చెప్పానని తాను చెప్పిందే జరిగిందన్నారు. తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుండి బిఆర్ఎస్ ను తరిమికొట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కుటుంబ కలహాలతో కేసీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని కుటుంబంలో ఒకరిపై మరొకరికి నమ్మకం లేదని బావకు బామ్మర్ది పైన, బామ్మర్దికి బావ పైన నమ్మకాలు లేవన్నారు. కేసుల నుండి బయటు పడటానికి హరీష్ రావు చీకట్లో బీజేపీతో మంతనాలు జరుపుతున్నాడని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది నిజం కాకపోతే భద్రాచలం రాముడిపై ఒట్టు వేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసే కేటీఆర్ హరీష్ రావు ని దగ్గరకు రానివ్వడం లేదని పేర్కొన్నారు. తాను చెప్పేవన్నీ వాస్తవాలని దొంగ సర్వేలతో, దొంగ ఏజెన్సీ లతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సీఎం హెచ్చరించారు. తమ క్యాబినెట్ సహచర మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారని, తెలంగాణలో ఏ ఒక్కరికి అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. దళితులు, గిరిజనులు ,ఆదివాసీలు, మైనారిటీలు ,మహిళలు, రైతులు ,విద్యార్థులు, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించడమే తమ ప్రభుత్వ దేహమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకువచ్చిందని ,ప్రతి ఒక్కరూ సుభిక్షితంగా ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు.

2023 జూలైలో ఖమ్మంలో ఒక అద్భుత సన్నివేశం జరిగిందని ఆ రోజున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరడం ,బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ముగింపు సభ నిర్వహించడం జరిగిందని ఆ రోజున రాహుల్ గాంధీ ఆ సభలో పాల్గొనడం జరిగిందన్నారు. తిరిగి 3 సంవత్సరాల తర్వాతన ఇదే జూలై నెలలో ఖమ్మంలో లక్షల మంది రైతులతో సభ నిర్వహిస్తున్నామని ఈ సభ నుండి సవాల్ విసురుతున్నానని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే చంద్రశేఖర రావు కాస్కో అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. ఈ రోజున 9 ఎకరాల నుండి 54 ఎకరాలు వరకు ఉన్న రైతులకు ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను జమ చేయడం జరుగుతుందని సీఎం చెప్పారు. రైతు బీమా, రైతు భరోసా ,రైతు రుణమాఫీ, రైతు పండించిన పంటలు గిట్టుబాటు ధరలు, వరికి బోనస్ ధర, ఉచిత విద్యుత్తు, పంట నష్టపరిహారం వీటన్నిటి కొరకు తామా అధికారంలోకి వచ్చిన రోజు నుండి ఈరోజు వరకు 1లక్షా 70 వేల కోట్ల రూపాయలను కేవలం 30 నెలల్లో ఖర్చు చేసిన ఘనత తమ ప్రభుత్వాన్ని అన్నారు . ఉచిత విద్యుత్ కోసం నెలకు 5525 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత తమదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదన్న కేసీఆర్ ఈరోజున కరెంటు తీగలు పట్టుకోవాలని మాడి మసైపోతావని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటి తాము తీసివేయలేదని ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఉంచి తమకు అప్పగించినప్పటికీ పొదుపు చేస్తూ సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. ఎద్దు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పినట్లుగా తాము ఆర్థికంగా ఎంత ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పథకాల అందిస్తున్నామన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ కు కుట్రలు, కుతంత్రాలు, తప్పుడు ప్రచారాలు చేయడం సహజంగా మారిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలే లేవని అలాంటప్పుడు తాము సర్వే చేయించామని ఆ సర్వేలో టిఆర్ఎస్కు అనుకూలంగా ఉందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. 2028 లో ఎన్నికలు జరగవని తెలంగాణలో 2029 లో ఎన్నికలు జరుగుతాయని సీఎం స్పష్టం చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ లు ఆన్ చేయాలని హరీష్ రావు అనడం అవివేకమని ఆ పంప్ హౌస్ లో ఆన్ చేస్తే భద్రాచలం దగ్గర గల 44 గ్రామాలు కొట్టుకుపోతాయని ఆ మూర్ఖుడికి ఆ విషయాలు తెలియవా అని రేవంత్ గజమెత్తారు. కేటీఆర్ ఒక సోంబేరని సాయంత్రం కాగానే పబ్బుల్లో పడుకుంటాడని సీఎం ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ మనుగుడా కష్టమని రేవంత్ చెప్పారు. తనకు జన్మనిచ్చినది మహబూబ్నగర్ జిల్లా అయినప్పటికీ తనకు రాజకీయంగా అవకాశం ఇచ్చింది ఖమ్మం జిల్లా మాత్రమేనని రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు అందించామని, సన్న బియ్యం అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణాలు కల్పించామని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రతి రైతుకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీలు రద్దు చేశామని, గతంలో 5, లక్షలు ఉన్న రుణాన్ని 10 లక్షలు పెంచామని, సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇవన్నీ చేస్తున్నందుకేనా తమ ప్రభుత్వాన్ని ఓడిస్తారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ను వంద అడుగుల లోతులో తొక్కి వేశారని ఇక పార్టీ మనుగుడా కష్టమేనన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో ఎన్ని కోట్ల అవినీతి చేశారు కేసీఆర్ బిడ్డనే ఈరోజు చెబుతుందన్నారు. 1400 కోట్లు ఆంధ్ర కాంట్రాక్టర్లకు అందించిన ఘనత కేసీఆర్ దేనిని కవిత చెప్పడం నిజం కాదా అని రేవంత్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 65,717 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రానున్న ఎన్నికల్లో 20 ఎంపీ సీట్లు గెలుచుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామన్నారు. ఆ వైపుగా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో ఉన్న రోజుల్లో నిర్మించిన ప్రాజెక్టులు ఈరోజు వరకు దెబ్బ తినలేదని 60 ఏళ్ల అయినప్పటికీ కూడా చెక్కుచెదరకుండా అనేక ప్రాజెక్టులు ఉన్నాయని కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం మూడేళ్లలోనే కొట్టుకపోవడమేనక ఎంత అవినీతి ఉందో అర్థమవుతుందన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజాపాలనను ప్రజలు దీవించాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాగానే ఐదు లక్షల మందితో మధిరలో బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ లోకి తరలించామని తద్వారా సాగరాయకట్టు శశ్యామల అవుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిర మైండ్లు కట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి రైతుకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ సభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , నీటిపారుదల శాఖ మంత్రిజిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి గారు భద్రాచలం ఎంపీ బలరాం నాయక్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ డాక్టర్ రామచంద్రనాయక్ సీనియర్ ఎమ్మెల్యేలు పాయ వెంకటేశ్వర్లు కోరం కనకయ్య రామదాసు నాయక్ మట్ట రాఘమై తెల్ల వెంకటరావు నవీన్ యాదవ్ ఎమ్మెల్సీలు శంకర్ నాయక్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాగరాజు పాల్గొన్నారు

## అన్ని దారులు రైతు ఆశీర్వాద సభ వైపే

మొదటి పేజీ తరువాయి..

తుఫాను ప్రభావంతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. రైతు భరోసా నిధుల విడుదల ముగింపు సందర్భంగా తిరిగి శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ సభకు మూడు లక్షల మేరకు అన్ని వర్గాల ప్రజలను ప్రత్యేకించి రైతులను మహిళలను యువతను తరలించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామాల్లో జనాలను తరలించేందుకు పార్టీ శ్రేణులు శ్రమించారు. రైతు ఆశీర్వాద సభ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన రైతు మేళాలకు కూడా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వ్యవసాయ రంగంలో నూతనంగా వచ్చిన సాంకేతిక యాంత్రీకరణ నూతన వ్యవసాయ పద్ధతులు హార్టికల్చర్ సెరికల్చర్ పశుసంవర్ధక శాఖల ద్వారా రైతులను అవగాహన కల్పిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేశారు. గురువారం పెద్ద ఎత్తున తరలిన రైతులు శుక్రవారం ఆశీర్వాద సభకు కొంత మేరకు దూరంగా ఉండగా మహిళలు డ్వాక్రా సంఘాల సభ్యులు యువత రైతు కూలీలు సభకు బయలుదేరి వెళ్లారు. గ్రామాలకు విరివిగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సులు ఇతర ప్రైవేటు వాహనాలు పూర్తి స్థాయి సామర్థం కంటే కొంతతక్కువ మందితో సభ కు తరలి వెళ్లాయి. అయితే కొన్ని గ్రామాల్లో కేటాయించిన బస్సుల్లో ఎక్కేవారే లేక గ్రామాల్లోనే సాయంత్రం వరకు వాహనాలు నిలిచిపోయి ఉన్నట్లు సమాచారం. కాగా వందలాదిగా తరలిన వాహనాలకు ఇతర రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొనడంతో పోలీసు శాఖ శ్రమించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంతో నిర్ణీత సమయానికి సభా వేదిక వద్దకు జనాలను తరలించడానికి వీలైనట్లు సమాచారం. ముందస్తు ప్రణాళికలతో గ్రామస్థాయి నుండి వచ్చే వారికి అవసరమైన భోజన ఏర్పాట్లను చేయడంతో ఎటువంటి సమస్యలు లేకుండా తిరిగి ఇళ్లకు చేరుకున్నట్లు తెలిసింది. సభ ప్రాంగణం ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలతో పాటు అడుగడుగునా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన విధులు ఎటువంటి సమస్యలు లేకుండా సభ సజావుగా సాగడంతో పాటు ప్రజలు క్షేమంగా ఇళ్లకు చేరుకునేందుకు వీలైనట్లు చెప్పవచ్చు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో ప్రత్యేకించి మధిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి తో బహిరంగ సభను నిర్వహించడం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊహించిన ఆశించిన మేరకు సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపించింది.

# దమ్మపేట తహశీల్దార్ సంతకాలు ఫోర్జరీ

ఇదివరకు రెవెన్యూ యంత్రాంగంతో నిమిత్తం లేకుండా.,అసలు వారి ప్రమేయమే అవసరం లేకుండా నేరుగా "సైట్ హ్యాక్" చేసి దొంగ పట్టాదారుపాస్పుస్తకాలు తీసేసుకున్న సంఘ టన మరువకముందే మరో దారుణం వెలుగు చూసింది. దీని పూర్వాపరాలిలా ఉన్నాయి.

**బతికుండగానే రికార్డుల్లో చంపేశారు**

మళ్ళ సత్యనారాయణ అనే ఓ పేద రైతుకి ఇదే మండలంలోని గొల్లగూడెం రెవెన్యూలో 5 ఎకరాల సాగు భూమి ఉన్నది. సర్వే నెంబర్:385/54 కి గానూ ఈయనకు 27100060299 పై పట్టాదారు పాస్పుస్తకం జారీ అవడం, దానిపై ఆయన రైతుభరోసా తదితర ప్రభుత్వ పర లబ్ధినీ పొందుతున్నారు. ఇది పూర్తిగా 1/70 అమలులో ఉన్న ప్రదేశం. గిరిజనేతర రైతుల మధ్యన క్రయ విక్రయాలు నిషిద్ధం. అంతే కాదు ప్రస్తుతం భూభారతిలో "పార్టేషన్" విధానం ఇప్పటికైతే లేదు. దీంతో మండలపల్లికి చెందిన ఒకరు సత్యనారాయణ కు చెందిన 5 ఎకరాల భూమిని కాజేసేందుకు ప్రణాళిక రచించారు. "పార్టేషన్" లేదుకాబట్టి.,"వారసత్వం" కింద యాజమాన్య హక్కుని కుటుంబ సభ్యునిగా పొందే వీలుమాత్రం ఏజెన్సీలో ఎలాగూ ఉన్నది కాబట్టి.,కుట్ర చేశారు. నిజానికి వారసత్వమంటే అర్థం "ఛస్తేనే వచ్చేది". దీంతో పట్టాదారుడైన "మళ్ళ సత్యనారాయణ" మరణించినట్లు డెత్సర్టిఫికెట్ సృష్టించి.,ఆయన ఫ్యామిలీ మెంబర్గా పైన చెప్పిన "ఆ మండలపల్లి వ్యక్తి" ని సత్యనారాయణకు ఏకైక వారసురాలిగా పొందుపరచి కథ మొదలెట్టారు. ఈ సంద ర్భంగా "తహశీల్దార్" "ఆర్ఐ" సంతకాలను కూడా ఆ సర్టిఫికెట్మీద ఫోర్జరీ చేసి పారేశారు. విషయం తెలియని తహశీల్దార్ నరేష్ ఎలాగూ సక్సెషన్కి ప్రొవిజన్ ఉంది కాబట్టి., సత్య నారాయణ పేరున ఉన్న 5 ఎకరాల భూమిని ఆయన వారసురాలిగా డెత్ సర్టిఫికెట్లో పొందుపరచబడిన దాని ఆధారంగా "మ్యుటేషన్" ఇచ్చారు. దీంతో వ్యవహారం వీధికెక్కింది. శుక్రవారం బాధిత రైతు సత్యనారాయణ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. తాను బతికుండగానే మరణించినట్లు సర్టిఫికెట్లు సృష్టించి.,తనకు గల 5ఎకరాల భూమిని మండలపల్లికి చెందిన ఒకరు కాజేశారని, ఇది అత్యంత అనాగరికమని, హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారుణానికొడిగట్టిన కొందరు అధికారులు లక్షల రూపాయలను లంచాలుగా మింగారని, వీళ్లకొచ్చే జీతాలు చాలక తనలాంటి పేదల ఉసురుపోసుకున్నారని, దీనిపై తాను క్రిమినల్ కేసులు పెట్టానని, తక్షణం ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి.,కఠినంగా శిక్షించాలని, తన రికార్డుని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.




ఈ దారుణానికి పాల్పడింది జిపిఏ : తహశీల్దార్ రాంనరేష్

దీనిపై దమ్మపేట తహశీల్దార్ కొప్పుల రాంనరేష్ ప్రభాతవార్తతో మాట్లాడారు. స్థానిక గ్రామపాలనాధికారి ఆ దారుణానికి ప్రధాన సూత్రధారిగా పేర్కొన్నారు. బతికున్న వారిని చనిపోయినట్లు డెత్సర్టిఫికెట్ సృష్టించిన మాట నిజమేనని., తనతోపాటు తమ ఆర్ఐ సంతకాలను కూడా ఫోర్జరీచేసేంతగా దిగ జారినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తాను జిల్లా కలెక్టర్కి నివేదిక పంపానని, జిపిఏ మీద క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. తన కార్యాలయ పరిధిలో ఏజెన్సీలో ఇంకేదేని అక్రమ "పార్టేషన్లు" జరిగినట్లయితే దానిమీద కూడా విచారణ చేస్తున్నానని.,తన హయాంలో ఎలాంటి అక్రమాలకూ తావు ఉండదని చెప్పారు. కాగా ఈ దొంగ డెత్సర్టిఫికెట్ల వ్యవహారంలో రేపటినుంచీ ప్రభాతవార్త లోతైన అధ్యయనాన్ని అందించడం జరుగుతుంది.

## చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసిన మిండా హరిబాబు

**అశ్వారావుపేట రూరల్, జూలై 10 (ప్రభాతవార్త):**
పట్టణంలోని 10వ వార్డులో అంగన్వాడీ చిన్నారులకు శుక్రవారం 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిండా మాట్లాడుతూ



చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన చిన్నారికి చేరేలా కృషి చేయాలని, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. యూనిఫాం ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన, విద్యపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. వార్డులో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హరిబాబు హామీ ఇచ్చారు. చిన్నారులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, కరుణా, రాంబాబు, శేఖర్, మస్తాన్, బాలాజీ, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా దాచి ఉంచిన టేకు కలప పట్టివేత

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం డి కొత్తూరు బీట్ లో అక్రమంగా దాచి ఉంచిన టేకు కలపను అటవీ శాఖ అధికారులు దాడి చేసి స్వాధీనపరుచుకున్నారు తెలంగాణ చత్తిస్గఢ్ సరిహద్దు



ఉన్న అటవీ ప్రాంతంలో గస్తీని బలోపేతం చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రంసింగ్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కమల తన సిబ్బందితో కలిసి గస్తీని ముమ్మర పరిచారు ఈ క్రమంలో డి కొత్తూరు సమీపంలో పెద్ద వాగులో అక్రమంగా టేకు చెట్లను నరికి దాచి ఉంచిన మూడు టేకు దుంగలు స్వాధీనపరుచుకున్నారు వాటి విలువ సుమారు 67 వేల రూపాయలు గా ఉంటుందని అంచనా వేశారు పట్టుకున్న టేకు కలపను భద్రాచలం కలప డిపో కి తరలించారు కలపను పట్టుకున్న విషయంలో జిల్లా ఉన్నతాధికారి సిబ్బందిని అభినందించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ సంపదను పరిరక్షి ంచేందుకు అటవీ శాఖ సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తుందని అక్రమంగా చెట్ల నరికివేత అటవీ ఉత్పత్తుల రవాణా మరియు స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ ఉన్నతాధికారులు హెచ్చరించారు




## దారి కోసం ఘర్షణ ఇరు వర్గాలపై కేసు నమోదు

**దమ్మపేట రూరల్ జూలై 10 (ప్రభాతవార్త :**
వ్యవసాయ భూమిలో దారి కోసం జరిగిన ఘర్షణలో ఇరువర్గాలపై కేసు నమోదయింది. ఎస్సై రాజేష్ కుమార్ వివరాలు ప్రకారం మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామపంచాయతీలో వ్యవసాయ భూమిలోనికి వెళ్లడానికి రోడ్డు నరిచేసే క్రమంలో గ్రామస్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.

## గరిడేపల్లి లో పిడుగు పాటు కు ఇల్లు ధ్వంసం

**3 లక్షల మేర నష్టం తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**కామేపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలోగురువారం అర్ధరాత్రి పిడుగు పడి భట్టు సునీత ఇల్లు ధ్వంసం అయింది. ఉరు ములు, మెరుపులతో వర్షం కురుస్తున్న సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు ప డింది. దీంతో ఇల్లు ధ్వంసం అయింది. సుమారు రూ. 3 లక్షల మేర నష్టం వా టిల్లింది. బాధిత





కుటుంబీకులు వెనుక గదిలో నిద్రిస్తుండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. పిడుగుపాటు శబ్దంతో వారు భయాందోళన చెంది పరుగులు తీశారు. ధ్వంసమైన ఇంటిని సర్పంచ్ ధారావత్ కంసిలి, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు, గ్రామస్తులు, టిపిసిసి జాయింట్ కన్వీనర్, సీనియర్ కాంగ్రెస్ నాయకు లు భట్టు రాంజీ నాయక్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు బోడ రాజేష్ నాయక్, గుగులోత్ గోపి, భట్టు నాను, కాలనీవాసు లు, యువజనులు ధారావత్ ప్రసాద్ తదితరులు పిడుగు పాటుకు ధ్వంసమైన ఇంటిని శుక్రవారం పరిశీలిం చారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిడుగు పాటు ప్రమాదం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

## కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం.

**ఏన్కూరులో గోదారమ్మకు ప్రత్యేక పూజలు.**

**వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

**ఏన్కూరు, జూలై 10, (ప్రభాత వార్త):**
కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనమని వైరా నియోజకవర్గ శాస న సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులో సీతారామ లిఫ్ట్ కెనాల్ ద్వా రా గోదావరి జలాలు నాగార్జున సాగర్ కాలువలోకి విడుదల చేయడంతో గోదారమ్మకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. సీతారామ లిఫ్ట్ కెనాల్ వంటి ప్రాజెక్టుల ద్వారా గోదావరి నీటిని సాగర్ కాలువలకు మళ్లించడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. సీతా రామ లిఫ్ట్ కెనాల్ ద్వారా వచ్చిన గోదావరి జలాలు.. నాగార్జున సాగర్ కాలువలో ప్రవహించ డంతో ఆయకట్టు ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. వైరా నియోజకవర్గ రైతుల సాగు నీటి అవసరాల కోసం సీతారామ ప్రాజెక్టు నుంచి.. నాగార్జునసాగర్ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చే యడం జరిగిందని ఆ యన అన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు రైతులకు నష్టం జరగకుం డా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని వైరా రిజర్వాయర్ కు మళ్లించడం జరుగుతుందని ఆయన అన్నా రు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వైరాకు తీసుకురావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న ట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు అధైర్య పడవద్దు అని రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే బాధ్యత తనద ని ఆయన స్పష్టం చేశారు. గోదావరి జలాలను నాగార్జునసాగర్ కాలువకు మళ్లించ డం ద్వారా వేలాది ఎకరాలకు సా గునీరు అందే అవకాశం ఉండటంతో పాటు.. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎంతోప్రయో జనం చేకూరుతుందని ఆయన తెలిపారు. రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి.. కృష్ణ జలాలతో అనుసంధానం చే యడం ద్వారా.. మధిర.. సత్తు పల్లి.. వైరా నియోజక వర్గాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం మాటల ప్రభుత్వ ము కాదని.. చేతల ప్రభుత్వమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సీతారామ రాజీవ్ లింకు కెనాల్ పూర్తి కావడమే ఇందుకు నిదర్శనమని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో సీతా రామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ బాబురావు, డిఈ చంద్రశేఖర్, వైరా ని యోజకవర్గ ఇన్చార్జి రామ్ పూడి రో శయ్య, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, ఖమ్మం జిల్లా కమిటీ కార్య దర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి, సామే లు, మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఓబిసి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూ క్యా లాలు నాయక్, మాదినేని లెనిన్, గుగులోతు శోభన్ నాయక్, తాళ్లూరి నవీన్, భామన, మాదినేని అశోక్, బానో తు రామారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం**

**యువజన నాయకులు గుర్రం జయకృష్ణ( కిట్టు)**

**కారేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష ్యమని కాంగ్రెస్ యూత్ నాయకులు గుర్రం కిట్టు( జయ కృష్ణ) అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ మాదారం గ్రామంలో వారం నూతనంగా నిర్మించిన రే వల్ల నవీన్ సరితల ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం రిబ్బన్ కట్ చేసి ఏజీ సీఎం పాస్టర్ ఎం ఏలియా గుర్రం కిట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగామాట్లాడుతూసింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కృషితో పేదల సొంతంటి కల నెరవేరింది అన్నారు. పేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కప్పెర రంగారావు పాస్టర్లు జాన్ వెస్లీ ఏ సైమన్ టి రాంబాబు కొండపల్లి ప్రభాకర్ కొండపల్లి సాలెం పస్తం సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై లక్ష్మీదేవిపల్లి పోలీసుల దాడి

**లక్ష్మీదేవిపల్లి, జూలై 8 (ప్రభాతవార్త:**
మండలంలోని మైలారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై లక్ష్మీ దేవిపల్లి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ. 1,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా సహకరించాలని, పేకాట వంటి అక్రమాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# మండల పిఆర్‌టియు తాత్కాలిక అధ్యక్షునిగా బి.మాన్సింగ్ నియామకం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

పి ఆర్ టి యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బూర్గంపహడ్ మండల అసోసియేట్ అధ్యక్షులు మాన్సింగ్ ని తాత్కాలిక మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నర్సయ్య జారీ చేసిన నియామక పత్రాన్ని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ మాన్సింగ్ కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకత్వం మాట్లాడుతూ, సంఘం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సభ్యత్వ నమోదు, సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. నియామకంపై స్పందించిన బి మాన్సింగ్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంఘ



అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ఉపాధ్యాయ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కేకే కమిటీ సమావేశంలో పాల్గొన్న బూర్గంపహాడ్ ఉద్యమకారులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జరిగిన తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ సమావేశంలో బూర్గంపహాడ్ మండలం నుంచి ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని కేకే కమిటీ అధికారికంగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండలం నుంచి తోడేటి సత్యనారాయణ, మర్రి సాంబారెడ్డి, పారుపల్లి శ్రీనివాస్, మేహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి, వారికి న్యాయం



చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- విద్యార్థుల యొక్క విద్య ఆరోగ్యంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి**

**- ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిడి చందన**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధను తీసుకొని వారికి విద్య వైద్యం అందించడంలో దృష్టి సారించాలని భద్రాచలం ఐటిడిఏ డిడి చందన సిబ్బందిని ఆదేశించారు శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించి తనిఖీ చేశారు ప్రైమరీ పాఠశాలను సందర్శించి రెండు మూడు తరగతుల విద్యార్థినీ విద్యార్థులతో కొద్దిసేపు ఉపాధ్యాయ పాత్ర పోషించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు ముఖ్యంగా లక్ష్మి అనే రెండో తరగతి చిన్నారి ని అభినందించారు అలాగే ఉపాధ్యాయులు వారి వారి బోధనలో నిమగ్నమై పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించి అభినందించారు హాస్టల్ నివాస గృహాలు పరిశీలించి అక్కడక్కడ చెత్త ఉండటం గ్రహించి సంబంధిత ఇంచార్జ్ ఉపాధ్యాయున్ని ఆమె మందలించారు ప్రతిరోజు నివాస గృహాలు శుభ్రం చేసి విద్యార్థుల ఆర్నోగ్య పట్ల జాగ్రత్త వహించాలని పాఠశాల ఏఎన్ఎమ్‌ కు పలు సూచనలు చేశారు ఈ సంవత్సరం చేరిన విద్యార్థులను ఎప్పటికప్పుడు పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితులు పై జాగ్రత్త వహించాలని సూచించారు అలాగే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠ్యాంశము బోధించేటప్పుడు బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు విద్యార్థులు హాజరు శాతం పెంచాలని పాఠశాలకు రాని విద్యార్థులను ప్రతిరోజు క్లాస్



టీచర్స్ విద్యార్థి తల్లిదండ్రులకు ఒకటికి రెండుసార్లు ఫోన్ చేసి రానిపక్షంలో వారి గ్రామానికి వెళ్లి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు గ్రామంలో ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు ఉన్న వారి స్థితిగతులను తెలుసుకొని వారికి చదువు వైపు మళ్లించేటట్లు చేయవలసిందిగా కోరినారు అలాగే పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని డిడి సూచించారు పాఠశాల భోజన పదార్థములు వండుటకు గ్యాస్ నే ఉపయోగించాలని కట్టెలను ఉపయోగించరాదని సంబంధిత ఇంచార్జ్ కు సూచనలు చేశారు పదవ తరగతి విద్యార్థుల్ని అన్ని సబ్జెక్టులపై అడిగి సమాధానాల్ని రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు అక్కడక్కడ కొన్ని లోపాలు తిరిగి పునరావృత్తం కాకుండా చూడాలని ప్రధానోపాధ్యాయుల్ని ఆదేశించినారు అనంతరం జిపిఎస్ నారాయణరావుపేట సందర్శించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరూ యాక్టివ్ గా ఉన్నారని పాఠశాల బాగాలేని కారణంగా నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బోర్డు ని అక్కడికి పంపించి ఏర్పాటు చేయించవలసినదిగా సంబంధిత ఉపాధ్యాయులను ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాసరావు ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు బాలాజీ నాగభూషణం కోటేశ్వరరావు వెంకట్ కళ్యాణి ఏఎన్ఎం సుభద్ర తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెం తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన దేవాలయ ఈవో శేషయ్య

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలిసియున్న శ్రీ ఆత్మారామ చంద్రస్వామి వారి దేవాలయానికి చెందిన భూములను సర్వే నిర్వహించి దేవాదాయ శాఖకు అప్పగించాల్సిందిగా ఆలయ ఈవో శేషయ్య శుక్రవారం దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు దుమ్ముగూడెం మండలంలోని దబ్బనూతల కొత్తూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ ఆత్మా రామచంద్ర స్వామి వారి



దేవాలయానికి చెందిన సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని అట్టి భూమిని దేవాలయానికి అప్పగించాల్సిందిగా ఆయన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పలువురు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ పాదయాత్రను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపు**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాలను పరిరక్షి స్తూ "సేవ్ ఐసీడీఎస్ - సేవ్ అంగన్వాడీ సెంటర్స్" నినాదంతో, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీలలో భద్రాచలం నుండి కొత్తగూడెం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతా మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు రూ.18,000 వేతనం అమలు చేయాలనే హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ ఉద్యోగులపై విధిస్తున్న తీలీవీ డ్యూటీతో పాటు ఇతర అదనపు పనులను రద్దు చేయాలని, ఫ్రీ ప్రైమరీ సెంటర్లను ఉపసంహరించుకోవాలని, రూ.1 కోటి ప్రమాద బీమా, హెల్త్ కార్డు, శినీ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాదయాత్రను ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె. సాబీర్ పాషా మరియు కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ప్రారంభిస్తారని తెలిపారు. పాదయాత్ర ప్రారంభ సందర్భంగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జమలయ్య. నాయకులు వేల్పుల మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు గోనే మణి. రెడ్డి అరుణ. సంధ్య. పాయం లత. చిన్నారి. శోభరాణి. అనిత. పార్వతి. శ్రీదేవి. సరోజా. కమల. తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# సీతారామ భూ నిర్వాసితులకు గోదావరి జలాలను అందించడంలో నిర్లక్ష్యం

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 10:**

సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ భూ నిర్వాసితులకు గోదావరి జలాలను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్ ఆరోపించారు. శుక్రవారం జూలూరుపాడు లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులు ఇప్పటికీ వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని, సాగునీటి అవసరాల కోసం గోదావరి జలాలు అందిస్తామని ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారని అన్నారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంతో ఈ ప్రాంతానికి సాగునీరు వస్తుందని ఆశించిన రైతులకు అన్యాయం చేస్తూ, గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏన్కూర్ లింక్ కెనాల్ నిర్మాణం కోసం జూలూరుపాడు మండల రైతులు తమ భూములను కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళ గడిచినా జూలూరుపాడు మండల రైతులకు చుక్క సాగునీరు కూడా అందలేదని అన్నారు. లింక్ కెనాల్ ప్రారంభమై ఏడాది దాటినా డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి ఇప్పటికీ భూసేకరణ కూడా పూర్తి కాలేదని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్, నిమ్మటూరి రామారావు, నర్వనేని కృష్ణ, వెంకటేశ్వర్లు, పుల్లారావు పాల్గొన్నారు.

# రేపటి జనసేన రాష్ట్ర నాయకులు జిఎస్ఆర్ పర్యటనను జయప్రదం చేయండి

**కొత్తగూడెం టౌన్, జూలై 10 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల. శ్రీనివాసరావు ఈ నెల 12న ఆదివారం రోజు కొత్తగూడెంకు విచ్చేయుచున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు కోరారు. డాక్టర్ జి. యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొత్తగూడెం ఏజన్సీ ప్రాంతం ప్రజలందరికి విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి ఉచిత మేగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వేలమందికి ఉచిత వైద్యం, అవసరమైన వారికి హైదరాబాద్ లో ఆపరేషన్లు చేయించినారు, మేగా జాబ్ మేళా ఏర్పాటు చేసి నిరుపేదలైన వందల మంది నిరుద్యోగులకు కార్పొరేట్ స్థాయి 100 కంపెనిలలో ఉన్నతమైన ఉద్యోగాలు ఇప్పించి లక్షల మంది మన్ననలు పొందిన, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కొత్తగూడెం జిల్లా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. విద్యానగర్ కాలనిలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్ జరుగు జనసేన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# పోడు పేరుతో అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్**

**- మద్దుకూరులోని అటవీ ప్లాంటేషన్ పరిశీలించిన డిఎఫ్.వో**

**చండ్రుగొండ ప్రభాతవార్త :**





చండ్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు శివారులోని అటవీ ప్లాంటేషన్ ను డీఎఫ్.వో (జిల్లా అటవీశాఖ అధికారి) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్లాంటేషన్ లో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం మొక్కల ఎదుగుదల, సంరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అడవులను నరికినా జంతువులను వేటాడినా ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేసారు. అలాంటి దోషులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ భూముల్లోకి చొరబడి చెట్లు నరకడం, పోడు పేరిట అడవులను ధ్వంసం చేయడం, వన్యప్రాణుల వేట పేరుతో జంతువులను వేటాడటం, ఉచ్చులు బిగించడం లేదా విద్యుత్ తీగలను అమర్చడం వంటివి చేస్తే ఫారెస్ట్ యాక్ట్ కింద కఠినమైన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తామన్నారు. అలాగే అటవీ ప్రాంతాలలో అక్రమ రవాణాను నిరోధించడానికి అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చండ్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కే తేజస్విని, డిప్యూటీ రేంజర్ కే లక్ష్మీ నృపతి, సెక్షన్ ఆఫీసర్ బీట్ ఆఫీసర్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాళీలను అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలి

**రుద్రంపూర్, జూలై 10 (ప్రభాతవార్త):**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉన్న సర్ ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను ఏరియాలో ఉన్న అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ పోస్ట్ లను కాలయాపన చేయకుండా భర్తీ చేయాలని కె జి ఎం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కోరారు. అందర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లు అందరు కలసి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు మెమొరాండం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎండీ రజాక్ మాట్లాడుతూ... గత కొంత కాలంగా కె జి ఎం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ అసిస్టెంట్ సమస్య పరిష్కారం కొరకు పోరాటం చేస్తుంది.అనేక సార్లు వినతి పత్రాల సమర్పణ చేయడం, హెడ్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేయడం జరిగినది. అదేవిధంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తో సంబంధిత సింగరేణి అధికారులతో మాట్లాడించిన ఫలితంగా ఈ నెల 8వ తేదీన నిర్వహించే సర్ ఫేస్ కౌన్సెలింగ్ ను క్యాన్సిల్ చేయడం జరిగినది. ఇకనైనా యాజమాన్యం ఏరియా లోని దాదాపు రెండు వందల సర్ ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్ట్ లను అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ లతో ఫిల్ అప్ చేయడానికి త్వరగా చర్యలను చేపట్టాలని యాజమాన్యాన్ని కె జి ఎం ఏరియా ఐ ఎన్ టి యు సి ద్వారా డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిలకల. రాజయ్య, జల్లి కిరణ్, వినోద్, కార్తీక్, ఉపేందర్, నాగార్జున, వెంకటేశ్వర్లు, ఉమ ర్ ఫరూక్, పప్పుల వినయ్, రామస్వామి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్‌లపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అవహేళన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

మధిర బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారిపై చేసిన అవహేళన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ తీవ్రంగా ఖండించారు.కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సంక్షేమం–అభివృద్ధికి బలమైన పునాది వేసిన నాయకుడని, అలాంటి మహానేతను ముఖ్యమంత్రి హోదాలో ఉండి అవమానించడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని అన్నారు. తెలంగాణ లేకపోతే నేడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి ఉండేదా అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు.కేటీఆర్ గారు హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ మ్యాప్‌పై నిలబెట్టి, తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, నేడు కూడా నగర ప్రజలు కేటీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.హరీశ్‌రావు గారు కేసీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను చూసే ఆయనపై పదేపదే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఖమ్మం జిల్లాకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిన నాయకుడని తెలిపారు. నేడు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోదగ్గ కొత్త అభివృద్ధి పనులు చూపలేక, పువ్వాడ అజయ్ కుమార్‌పై విమర్శలకు దిగడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి హోదాలో ఖమ్మం జిల్లాకు వచ్చిన రేవంత్‌రెడ్డి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత, జిల్లాకు కొత్త పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడతారని ప్రజలు భావించారని, కానీ ఆయన ప్రసంగమంతా కేసీఆర్ కుటుంబంపై రాజకీయ విమర్శలకే పరిమితమైందని విమర్శించారు.చైతన్యానికి చిరునామా అయిన ఖమ్మం జిల్లా వేదికగా చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ రాజకీయ పతనానికి నాంది పలుకుతాయని హెచ్చరించారు. ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలు మానుకుని ప్రజల సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలని రేవంత్‌రెడ్డికి సూచించారు.ఖమ్మం జిల్లా ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి సమాధానం చెబుతారని ఆర్.జె.సి. కృష్ణ పేర్కొన్నారు.

# సీఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం

**– బీఆర్ఎస్ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** అభివృద్ధి, ప్రగతి అంశాలను పక్కనబెట్టి ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం ముఖ్యమంత్రి హోదాకు ఏమాత్రం తగదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరం.కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన ఒక కన్నును కోల్పోయారు. అలాంటి వ్యక్తిగత విషాదాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించడం రాజకీయ సంస్కృతికి విరుద్ధం. అలాంటి వ్యాఖ్యలను సీఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో ఖమ్మం జిల్లాకు వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. నేడు నిర్మాణంలో ఉన్న సస్పెన్షన్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, ఖమ్మం–బుదిదెంపాడు నాలుగు లైన్ల రహదారి వంటి అనేక అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమయ్యాయి.అయితే నేడు ఖమ్మం పర్యటనలో కొత్త అభివృద్ధి గురించి చెప్పడానికి ఏమీ లేక, వ్యక్తిగత విమర్శలు, దూషణలకే ముఖ్యమంత్రి పరిమితం కావడం దురదృష్టకరం. రాష్ట్ర ముఖ్యమంత్రి అనే హోదాకు తగిన సంయమనం మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏదైనా ఉంటే ప్రజలకు వివరించాలి. అంతేగానీ వ్యక్తిగత దూషణలు చేయడం వల్ల ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో చేసిన హామీలు, ప్రమాణాల గురించి ప్రజలకు తెలుసు. ప్రజలను భావోద్వేగాలతో కాకుండా అభివృద్ధి, పరిపాలనతోనే విశ్వాసం పొందాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా చారిత్రాత్మకం...

**- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూలై 10 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా పథకం చారిత్రాత్మకమైనదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీ.సీ.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు భరోసా పంపిణీ ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలోని జగన్నాధపురం లో ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు హాజరైన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రైతువేదికల్లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతు శ్రేయస్సు కోసం 2 లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ వంటి సంక్షేమ పథకాలు చేపడుతున్నదని అన్నారు. పది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. తెలంగాణ రైతులు కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, మంత్రివర్గానికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శంభో శంకర్, ఎ.ఈ.ఓ లు సత్యం, పవన్, విశాల, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 10 ప్రభాతవార్త:**




తెలంగాణలో విద్యారంగాన్ని నిరక్ష ్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. విద్యా సమస్యల పరిష్కారంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పూర్తిగా విజయవంతమైంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించగా, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద నాగకృష్ణ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బుర్రి వీరభద్రం, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం రోజురోజుకూ సంక్షోభంలోకి నెట్టబడుతోందని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనను విరమించుకుని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు రూ.250 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి సంతోష్, గుగులోత్ వీరభద్రం, పీడీఎస్‌యూ నాయకులు విఘ్నేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రయోజనాల పరిరక్షణకు కేంద్రం జోక్యం చేసుకోవాలి...

**- కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన రాజిరెడ్డి**

**కొత్తగూడెం, జూలై 10 (ప్రభాతవార్త):**




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ప్రయోజనాలను పరిరక్షి ంచి, సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సంఘం వినతిపత్రం సమర్పించింది. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున, సంస్థ అభివృద్ధి, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని సంఘం పేర్కొంది. పదేళ్లుగా గుర్తింపు పొందిన యూనియన్‌గా సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపింది. వేలానికి సిద్ధంగా ఉన్న శ్రావణపల్లి, కేకే 6 అండర్‌గ్రౌండ్ మైన్, మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్‌లతో పాటు అన్ని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేసింది. గతంలో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కోయగూడెం3, సత్తుపల్లి3 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపులను రద్దు చేసి తిరిగి సింగరేణికే అప్పగించాలని కోరింది.సింగరేణి ప్రాజెక్టులకు పెండింగ్‌లో ఉన్న పర్యావరణ, అటవీ అనుమతులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే ప్రాధాన్యతతో త్వరితగతిన మంజూరు చేయాలని, టీజెన్‌కో, టీజీ ట్రాన్స్‌కో తదితర సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.57 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేసింది.బొగ్గు మంత్రిత్వ శాఖ కమిటీ నిర్వహించిన సైట్ విజిట్, సీఎస్ఆర్ అక్రమాలపై విచారణ నివేదికలను బహిర్గతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే ఎన్‌సీడబ్ల్యూఏ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కొత్త బొగ్గు వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, 202324, 202425 ఆర్థిక సంవత్సరాల్లో బొగ్గు ఉత్పత్తి, నిల్వల గణాంకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని కోరింది. సింగరేణిలో కార్మిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని టీబీజీకేఎస్ తన వినతిపత్రంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

## జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు..

**కొత్తగూడెం లీగల్, జూలై 10 (ప్రభాతవార్త):**



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి యం.రాజేందర్ ఆదేశాలం మేరకు డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ చల్లగాలి సాహితి చుంచుపల్లి మండలోని చుంచుపల్లి హైస్కూల్ లో న్యాయ ఆవగాహన సదస్సు ఏర్పాటు చేసి విధ్యార్థిని విద్యార్థులకు చట్టలపై ఆవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ వల్ల సంభవించే అనార్థాలను పిల్లలకు తెలియ చేశారు. మత్తు పదార్థాలకు పిల్లలను ఏలా బానిసలుగా చేస్తారు అనే విషయలు క్షుణ్ణంగా తెలియచేశారు. పోక్సో చట్టం 2012, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల లెబర్ యక్ట్ ల గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్స్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**- బీఎంఎస్ కృషి ఫలితమే సింగరేణికి తాడిచర్ల-॥ బొగ్గు బ్లాక్**

**- ఏబీకేఎంఎస్-బీఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్, మిఠాయిల పంపిణీ**

**కొత్తగూడెం, జూలై 10 ప్రభాతవార్త:**



తాడిచర్ల-॥ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన కేంద్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) ఆధ్వర్యంలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ లో పిట్ సెక్రటరీ ఉప్పు శ్యాంసుందర్ అధ్యక్షతన శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించి, గని కార్మికులు, అధికారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్–బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... గత రెండేళ్లుగా తాడిచర్ల-॥ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని బీఎంఎస్ నిరంతరం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిందని తెలిపారు. ఇటీవల కూడా యూనియన్ ప్రతినిధులు నేరుగా కలిసి ఈ బొగ్గు గని సింగరేణికి ఎంత అవసరమో సమగ్రంగా వివరించగా, ప్రధాన మంత్రి ఆమోదంతో కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల-॥ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం బీఎంఎస్ నిరంతర కృషికి లభించిన గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా సింగరేణిలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు కలిపి సుమారు 75 వేల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా లభించిందని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి సింగరేణి కార్మికుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఐఎన్‌టీయూసీ నాయకులు ఈ గని కేటాయింపును తమ ఘనతగా చెప్పుకోవడం విచారకరమని అన్నారు. నిజంగా కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి సింగరేణికి రావలసిన 56వేల కోట్ల బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎంఎస్ నిరంతర పోరాట ఫలితంగా సాధించిన విజయాన్ని తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. జి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ... మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్న సింగరేణిని ఆదుకునేందుకు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సింగరేణి విస్తరణ, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు లభిస్తున్నాయని, ఇది సంస్థ భవిష్యత్తుకు ఎంతో శుభపరిణామమని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడుతూ ఫలితాలు సాధిస్తున్న కార్మిక సంఘం బీఎంఎస్ మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని కొత్త బొగ్గు గనులు, ఉపాధి అవకాశాలు, సంస్థ విస్తరణ కోసం కార్మికులందరూ బీఎంఎస్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ విత్తనాల నాగ ప్రసాద్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఐత రవి, జె. క్రాంతి, ఎస్. శ్రీనివాస్, ఎం.వి. చారి, హెడ్ ఓవర్‌మెన్‌లు బి. సురేష్, ఎం. సురేష్, బల్లి శ్రీనివాస్, అలీ ప్రకాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్ని దారులు రైతుఆశీర్వాద సభ వైపే

**- గ్రామాలు మండలాల నుండి పెద్ద ఎత్తున తరలిన రైతులు, మహిళలు**

**- ఆర్టీసీ బస్సులు వాహనాలతో ట్రాఫిక్ జామ్**

**- ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో కష్టించిన పోలీసులు**

**- సభ సక్సెస్‌తో కాంగ్రెస్ నాయకుల్లో జోష్**

**చింతకాని /మధిర జూలై 10 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం జగన్నాధపురం లో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ విజయవంతమైంది. ముందస్తుగా చేపట్టిన ప్రచారం నేపథ్యంలో గ్రామస్థాయిలో పట్టణ మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించారు. గత నెల 30న నిర్వహించ తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ తుఫాను ప్రభావంతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. రైతు భరోసా నిధుల విడుదల ముగింపు సందర్భంగా తిరిగి శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ సభకు మూడు లక్షల మేరకు అన్ని వర్గాల ప్రజలను ప్రత్యేకించి రైతులను మహిళలను యువతను తరలించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామాల్లో జనాలను తరలించేందుకు పార్టీ శ్రేణులు శ్రమించారు. రైతు ఆశీర్వాద సభ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన రైతు మేళాలకు కూడా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వ్యవసాయ రంగంలో నూతనంగా వచ్చిన సాంకేతిక యాంత్రీకరణ నూతన వ్యవసాయ పద్ధతులు హార్టికల్చర్ సెరికల్చర్ పశుసంవర్ధక శాఖల ద్వారా రైతులను అవగాహన కల్పిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేశారు. గురువారం పెద్ద ఎత్తున తరలిన రైతులు శుక్రవారం ఆశీర్వాద సభకు కొంత మేరకు దూరంగా ఉండగా మహిళలు డ్వాక్రా సంఘాల సభ్యులు యువత రైతు కూలీలు సభకు బయలుదేరి వెళ్లారు. గ్రామాలకు విరివిగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సులు ఇతర ప్రైవేటు వాహనాలు పూర్తి స్థాయి సామర్థం కంటే కొంతతక్కువ మందితో సభ కు తరలి వెళ్లాయి. అయితే కొన్ని గ్రామాల్లో కేటాయించిన బస్సుల్లో ఎక్కేవారే లేక గ్రామాల్లోనే సాయంత్రం వరకు వాహనాలు నిలిచిపోయి ఉన్నట్లు సమాచారం. కాగా వందలాదిగా తరలిన వాహనాలకు ఇతర రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొనడంతో పోలీసు శాఖ శ్రమించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంతో నిర్ణీత సమయానికి సభా వేదిక వద్దకు జనాలను తరలించడానికి వీలైనట్లు సమాచారం. ముందస్తు ప్రణాళికలతో గ్రామస్థాయి నుండి వచ్చే వారికి అవసరమైన భోజన ఏర్పాట్లను చేయడంతో ఎటువంటి సమస్యలు లేకుండా తిరిగి ఇళ్లకు చేరుకున్నట్లు తెలిసింది. సభ ప్రాంగణం ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలతో పాటు అడుగడుగునా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన విధులు ఎటువంటి సమస్యలు లేకుండా సభ సజావుగా సాగడంతో పాటు ప్రజలు క్షేమంగా ఇళ్లకు చేరుకునేందుకు వీలైనట్లు చెప్పవచ్చు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో ప్రత్యేకించి మధిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి తో బహిరంగ సభను నిర్వహించడం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊహించిన ఆశించిన మేరకు సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపించింది.




# మధిరకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు

**- డిప్యూటీ సీఎం కోరికకు సీఎం గ్రీన్ సిగ్నల్**

**- ఇంజనీరింగ్ కళాశాల హామీ నెరవేర్చిన భట్టి**

**మధిర జూలై 10 ప్రభాతవార్త:**

మధిర నియోజకవర్గ కేంద్రానికి ఇంజనీరింగ్ కళాశాలను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరిక మేరకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషికి తోడుగా మధిరలో కళాశాల కోసం చేసిన విన్నపానికి తక్షణమే స్పందించారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానని, ప్రత్యేకించి విద్య వైద్య రంగాలు మౌలిక సదుపాయాల కల్పన పట్ల ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా డిప్యూటీ సీఎం ఈ ప్రాంత విద్యార్థులకు యువతకు ఉన్నత సాంకేతిక విద్యను అందించే లక్ష్ యంతో ఇప్పటికే నూతనంగా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ను , జవహర్ నాలెడ్జ్ సెంటర్ ను ఐటీ హబ్ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలకు ఆమోదయోగ్యం లభించిన సంగతి తెలిసిందే. క్రమంలోనే ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం మంజూరు ఇవ్వడంతో ఈ ప్రాంత విద్యార్థులకు యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందం ఉండడంతో నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు యువత ప్రత్యేకించి తల్లిదండ్రులు ఈ ప్రాంత విద్యావంతులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి ప్రదాత "మధుబాబుకు జై కొట్టిన" గంగారం ప్రజలు...

**- ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపిన మధుబాబు సైన్యం..**

**సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :**

సంపాదించిన డబ్బులు ప్రతి వ్యక్తి జాగ్రత్తగా భవిష్యత్ తరాల కోసం దాచుకునే ఈ రోజుల్లో గంగారంలో జన్మించిన ఓ యువ ఆణిముత్యం సంపాదించిన దాంట్లో జన్మనిచ్చిన గ్రామానికి ఖర్చు చేసి శభాష్ అనిపించుకుంటున్న దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) పుట్టినరోజు వేడుకలు గంగారం గ్రామంలో శుక్రవారం మధుబాబు సైన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి గ్రామంలో డీజే లతో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించి మధు బాబుకు జేజేలు పలికారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న గంగారం గ్రామంలో దాసరి మధుబాబు కోట్లాది రూపాయల సొంత నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, కులమతాలకు అతీతంగా దేవాలయాలు, చర్చిలు, మసీదు లు, తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న గ్రామ అభివృద్ధి ప్రదాత గా ఆ పేరుకు సార్ధకతగా ఉండే విధంగా ఆయన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా గ్రామంలో ఆయన ఫ్లెక్సీలు ట్రాక్టర్లకు పెట్టి గ్రామ ప్రధాన రహదారి తో పాటు, అశ్వరావుపేట, సత్తుపల్లి ప్రధాన రహదారిలో ఈ ర్యాలీ డీజే పాటలతో అభిమానులు నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం తండ్రి మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకట్రామిరెడ్డి ( చిట్టి నాయన) పుట్టినరోజు సందర్భంగా మధుబాబు సొంత నిధులతో దాదాపు 20 లక్షల రూపాయల



విలువైన కొత్త ట్రాక్టర్, మంచినీటి ట్యాంకర్ ను, గ్రామ పంచాయతీకి, హైస్కూల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఫర్నిచర్ ను, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల చేతుల మీదుగా అందజేశారు. గ్రామంలో ప్రభుత్వంతో పని లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న దాసరి మధుబాబును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఈ గ్రామంలో ఆణిముత్యం లాంటి మధుబాబు పుట్టటం మీ అందరి అదృష్టంగా గతంలో గ్రామంలో జరిగిన సమావేశాల్లో కొనియాడటం విశేషం. మధుబాబు జన్మదినం వేడుకలు గ్రామంలో సర్పంచ్ కాకర్ల రేవతి ,ఉపసర్పంచ్ బి రాధా, గ్రామ శాఖ అధ్యక్షులు కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి రమేషు, మధుబాబు సైన్యం, ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరుపుకోవటం జరిగింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా పోలీసులు భారీ బందోబస్త్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా చింతకాని మండలం,జగన్నాథపురంలోని నామవరం క్రాస్ రోడ్ లో జరిగిన రైతు ఆశీర్వాద సభను పురస్కరించుకొని జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసింది. పర్యటన మొత్తం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అధికారులను,సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా పోలీసు శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల బందోబస్తు ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. పర్యటన విజయవంతం కావడంలో పోలీసు అధికారులు, సిబ్బంది చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సమిష్టి కృషి ప్రశంసనీయమని అన్నారు. బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసిన పోలీస్ కమిషనర్...భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావం, అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆకాంక్షి ంచారు.



# సీతారామ గోదావరి జలాలతో వైరా నియోజకవర్గం సస్యశ్యామలం

**- లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయరుకు నీళ్లు విడుదల**

**- డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి**

**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**



***జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 10:*** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుంచి ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ శుక్రవారం విడుదల చేశారు. మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సమీపంలో ఉన్న సీతారామ లింక్ కెనాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే, కెనాల్ గేట్ల వద్ద గోదావరి జలాలకు స్వాగతం పలికి నమస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. వైరా నియోజకవర్గ రైతాంగానికి గోదావరి జలాలు అందడం



ద్వారా ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. జూలూరుపాడు మండల ప్రాంతంలో సీతారామ ఇరిగేషన్ మెయిన్ కెనాల్ కు అనుసంధానంగా డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఏడాదిలోగా డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణాలను పూర్తి చేసి గోదావరి జలాలతో ఈ ప్రాంత రైతాంగ సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేశామని, వ్యవసాయ పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమం, అభివృద్ధినే ధ్యేయంగా పాలన సాగిస్తోందని అన్నారు. ఇంతేగాక ఎన్నికల హామీల్లో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి ్ర, గృహలక్ష్మి ్ర, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ కూడా పూర్తయిందని, అందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. కళ్యాణలక్ష్మి ్ర, షాదీ ముబారక్, పెన్షన్లతో పాటు సీఎంఆర్ఎఫ్ సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభకు రైతులు లక్షలాదిగా తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, చౌడం నరసింహారావు, సర్పంచ్ నవీన్, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పట్టా భూమిలో అక్రమ ట్రాన్స్‌ఫార్మర్?..

- అధికారుల స్పందనతో కదిలిన విద్యుత్ శాఖ
- “వార్త” కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు
- విచారణకు ఆదేశాలు

**చుంచుపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):**

పట్టా భూమిలో ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారంటూ రైతు బాదావత్ రాములు చేసిన ఫిర్యాదు విద్యుత్ శాఖలో చర్చనీయాంశమైంది. ఈ అంశంపై శుక్రవారం “వార్త” దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన కొత్తగూడెం సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ (ఎస్ఈ) ఘటనపై విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు సమాచారం. రైతుకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. విద్యుత్ చట్టం-2003 నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తన పట్టా భూమిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారని రైతు బాదావత్ రాములు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులను


వార్త
శుక్రవారం 10, జూలై 2026
“కరెంటోళ్లు” అత్యుత్సాహం...

ఆశ్రయించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని ఆయన వాపోయారు. తన భూమి నుంచి అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించడమే తన ఏకైక డిమాండ్ అని పేర్కొన్నారు. ఈ అంశాన్ని శుక్రవారం “వార్త” దినపత్రిక ప్రధానంగా ప్రచురించడంతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. రైతుకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంపై సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) సంబంధిత అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. అదేవిధంగా, వాస్తవ పరిస్థితులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# “సర్” డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి...

- డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ

**కొత్తగూడెం, జూలై 10 ప్రభాతవార్త:**






ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇల్లందు ఈ ఆర్వో రవీంద్రనాథ్, కొత్తగూడెం తాసిల్దార్, పుల్లయ్య, మణుగూరు తాసిల్దార్ నరేష్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, డి ఎం ఎల్ టి సాయి కృష్ణ, పినపాక ఎలక్షన్ డి టి అనూష ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు కృతజ్ఞతలు

- ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలి
- బంజారా సంఘాల జేఏసీ

**పాల్వంచ టౌన్, జూలై 10 (ప్రభాతవార్త):**

ఇటీవల గిరిజన పూజారి భూక్య మంగీలాల్‌పై విచక్షణరహితంగా దాడిచేసిన ఘటనలో కానిస్టేబుల్‌పై జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచనలతో చర్యలకు ఉపక్రమించడంపట్ల బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బాధితుడు భూక్య మంగీలాల్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాల్వంచలోని తాటిపల్లి విల్లాస్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గిరిజన పూజారి భూక్య మంగీలాల్‌పై ఈనెల 4వ తేదీన అదే విల్లాస్‌లో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ సంతోష్ అకారణంగా దాడి చేసి కులంపేరుతో ధూషించి, గాయపరిచిన విషయం విధితమే. ఈ విషయమై జేఏసీ ఆధ్వర్యంలో బాధితుడితో కలిసి బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి ఫిర్యాదు చేయగా ఎస్పీ వెంటనే స్పందించినట్లు చెప్పారు. ఈ మేరకు నిందితుడు సంతోష్‌పై పాల్వంచ పట్టణ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు ఇతర పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ శుక్రవారం ఘటనా స్థలిని పరిశీలించి విచారణ



చేపట్టారు. ఈ సందర్భంగా వేగంగా స్పందించి బాధితుడి పక్షాన నిలిచిన ఎస్పీకి జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని, చట్టాన్ని అతిక్రమించి భౌతికదాడులకు పాల్పడకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి అనవసరంగా దాడులకు పాల్పడి వారి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ కార్యదర్శి ధరావత్ కాన్షిరం. భూక్యా మంగీలాల్. కత్రం మోహన్ రావు. అశోక్. వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సింగరేణి పనితీరుకు జాతీయ ముద్ర

- దేశంలోని 50 అత్యుత్తమ గనుల్లో సింగరేణి
- మొత్తం 5 గనులకు 5-స్టార్ రేటింగ్
- మరో 17 గనులకు 4-స్టార్ రేటింగ్

**కొత్తగూడెం, జూలై 10, ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పనితీరుకు జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రకటించిన 2024-25 సంవత్సరానికి సంబంధించిన 5స్టార్ గనుల జాబితాలో సింగరేణికి చెందిన ఐదు గనులు చోటు దక్కించుకోవడం సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది. దేశవ్యాప్తంగా 382 బొగ్గు గనులు పోటీపడగా, కేవలం 50 గనులే 5స్టార్ రేటింగ్ సాధించాయి. వాటిలో ఐదు గనులు సింగరేణికి చెందినవే కావడం విశేషం. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె. న్యూటెక్, ఆర్.కె6, సత్తుపల్లి ఏరియాలోని జె.వి.ఆర్ ఓసీ2, బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్, రామగుండం3 ఏరియాలోని ఆర్.జి ఓసీ1 ఈ ఘనత సాధించాయి. గనుల పనితీరు, భద్రతా ప్రమాణాలు, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక వినియోగం, సామాజిక బాధ్యత వంటి ఏడు ప్రధాన విభాగాల్లో 50 అంశాలపై జరిగిన కఠిన మూల్యాంకనంలో ఈ గనులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఒక గని అదనంగా 5స్టార్ రేటింగ్ సాధించడం సింగరేణి పనితీరు నిరంతరం మెరుగుపడుతున్నదనే విషయాన్ని చాటుతోంది. అంతేకాకుండా మరో 17 గనులు 4స్టార్ రేటింగ్ సాధించడం కూడా సంస్థ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని గనులు 5స్టార్ రేటింగ్ సాధించి సింగరేణి ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షి ంచారు.

# అన్ని దానాలకెల్లా అన్నదానం ఎంతో మిన్న

- అన్నదానాన్ని ప్రారంభించిన కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి

**పాల్వంచ టౌన్, జూలై 10 ప్రభాతవార్త:**



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో మిన్న అని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని ముస్లిం మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌడు పీరీల ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శుక్రవారం 46వ డివిజన్ పరిధిలోని జెండాల బజార్ లో అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాలతో పాటు 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై.వెంకటేశ్వరరావు మైనారిటీ నాయకులు సయ్యద్ కరీం, షేక్ నిజాముద్దీన్, షేక్ యాకుబ్, షేక్ అజ్మత్ అలీ, నసీర్, గుంపావళి, జాకీర్, ఖాసీం అలీ, యాకుబ్ అలీ, బషీర్, సాజిద్, రంజాన్ అలీ, యాసిన్, షేక్ పాసి, బల్లు, సోను, జమీర్, సమీర్, చోటు, షాహిన్, సమీర్ హుస్సేన్, షహనుద్దీన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు ఘన సత్కారం

- కులవృత్తి కార్మికుల ఆరోగ్య హక్కుల కోసం శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం పోరాటం కొనసాగుతుంది
- శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

ఖమ్మం వైద్య విభాగం,జూలై 10(ప్రభాతవార్త):





జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌లో శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి.) సీనియర్ డాక్టర్ షేక్ ఏడుకొండల,శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం సభ్యులు పాల్గొని మత్స్యకారులకు జాతీయ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి. మాట్లాడుతూ, దేశ ఆహార భద్రత, పోషకాహార పరిరక్షణ మరియు ఆర్థికాభివృద్ధిలో మత్స్యకారుల సేవలు అమూల్యమని కొనియాడారు. సమాజ నిర్మాణంలో వారి కృషి ఎంతో గొప్పదని పేర్కొంటూ వారి సేవలను అభినందించారు. అదేవిధంగా కులవృత్తులు నిర్వహించే కార్మికులు తమ వృత్తి కారణంగా ఎదుర్కొనే వివిధ ఆరోగ్య సమస్యలు, వృత్తిపరమైన వ్యాధులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఈ ప్రజాహిత ఉద్యమానికి మత్స్యకారులు, కులవృత్తి కార్మికులు మరియు ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం ముగింపులో మత్స్యకారుల ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం మత్స్యకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి ఆరోగ్య హక్కుల పరిరక్షణకు శ్రీరక్ష ఆరోగ్య సేవా బృందం కట్టుబాటును మరోసారి చాటిచెప్పింది.




## సీఎం సభలో జర్నలిస్టుల నిరసన

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్
- ప్లే కార్డులను ప్రదర్శించిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం, అడ్డుకున్న పోలీసులు

ఖమ్మం జూలై 10, ప్రభాతవార్త:



ఖమ్మం లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం శుక్రవారం సీఎం బహిరంగ సభలో నిరసన తెలిపారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జర్నలిస్టులు చింతకాని మండలం జగన్నాథపురం లో ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభలో ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగా జర్నలిస్టులు ఒకసారిగా లేచి నిలబడి తమ వద్ద ఉన్న ప్లే కార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఆందోళన చేస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేసి ప్లే కార్డులను తొలగించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టిజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి , నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్రో ఈవినింగ్ ఎస్ వెంకటరెడ్డి, జీవన్ రెడ్డి, మురళి, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, రోసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ పెన్షన్ జన జాగరణ పోస్టర్ ఆవిష్కరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 10:

సిపిఎస్ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మండల పరిధిలోని పడమట నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంఈఓ జుంకీలాల్ చేతుల మీదుగా జన జాగరణ గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టియు మండల అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సిపిఎస్ నూతన విధానం రద్దుకు కార్యాచరణ ప్రకటించి, న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకరరావు, మండలం అధ్యక్షుడు బొబ్బిల్లపాటి పుల్లారావు, ఉపాధ్యాయులు లింగయ్య, వెంకట రమణ, కృష్ణకుమారి, చంద్రశేఖర్, రాందాస్, సుధాకర్ రెడ్డి, అనిల్ కుమార్, దేవేందర్, హనుమ, కిరణ్, మంగీలాల్ పాల్గొన్నారు.



## గోదావరి జలాలతో సస్యశ్యామలం

- 30 నెలలలో 36 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతంగ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
- ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకటి శ్రీహరి
- ప్రతి రైతుకు త్వరలో భూదార్ కార్డు పంపిణీ
- కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి బిఆర్ఎస్ అవినీతికి పాల్పడింది
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ఖమ్మం జూలై 10 ప్రభాతవార్త:

కాంగ్రెస్ సర్కార్ ఖమ్మం జిల్లాలో రైతు ఆశీర్వాద సభను ఏర్పాటు చేసి రైతన్నలకు భరోసా కల్పించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన రైతు ఆశీర్వాద సభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాటు పలువురు మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరైన ఈ సభలో రైతులను ఆకట్టుకునేందుకు రైతు ఆశీర్వాద సభ సక్సెస్ ఫుల్ గా సాగింది. ఈ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... గోదావరి జలాలతో రైతుల పంటలను సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలలో సాగునీరు అందించి రైతు రుణం తీర్చుకుంటామని అన్నారు. గోదావరి నీళ్లను పాలేరులో పోసి సాగర్ రాయికట్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని భరోసా ఇచ్చారు. సత్తుపల్లి టన్నల్ కాల్వ పూర్తి చేసి గోదావరి జిల్లాలు అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు కావస్తున్న తరుణంలో 36 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయటం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపిందని, రైతులను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయటం సంతోషదాయకమన్నారు. మొక్కజొన్న పంటను కొనుగోలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట యావత్తు దేశానికే ఆదర్శమని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక లక్ష 60 వేల కోట్లు వ్యవసాయానికి ఖర్చు చేయడం జరిగింది అన్నారు.

### - రైతంగ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..

### - ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకటి శ్రీహరి..

రైతంగ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని, హరిత విప్లవం సాధించడం కోసం రైతు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ శాఖ మంత్రి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే రైతులకు మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసునని అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి పాలనను అప్పగించారని, వారి రుణం తీర్చుకోవడం కోసం నేడు రైతు ఆశీర్వాద సభను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు .

### - ప్రతి రైతుకు త్వరలో భూదార్ కార్డు పంపిణీ..

### - కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి బిఆర్ఎస్ అవినీతికి పాల్పడింది..

### - రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



ప్రతి రైతుకు త్వరలో భూదార్ కార్డు పంపిణీ చేయాలని తమ ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని, పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వే విజయవంతం అయిందని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆధార్ కార్డు తరహాలోనే భూదార్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని, గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేర్లతో అవినీతి అక్రమాలకు పాల్పడితే తమ ప్రభుత్వం గడిచినరెండున్నర సంవత్సరాల కాలంలో అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మనసు గెలుచుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచామని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గం మధిర పరిధిలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద చేపట్టిన రైతు ఆశీర్వాద సభ విజయవంతం కావటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. వరుణ దేవుడు కరుణించటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభ సక్సెస్ ఫుల్ గా సాగింది. అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఆర్టీసీ బస్సులలో ప్రజలను పెద్ద ఎత్తున సభ స్థలానికి తరలించారు. ఈ సభ కని విని ఎరగని రీతిలో నిర్వహించటంతో రైతులను నూతన ఉత్సాహం నింపింది.

## సింగరేణి ఆఫీసర్ల ఆందోళనకు కవిత మద్దతు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10:**

తమ డిమాండ్ల సాధన కోసం మణుగూరు ఏరియాలో ఆందోళన చేస్తున్న సింగరేణి అధికారులకు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మద్దతు తెలిపారు. ఆమె శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటన సందర్భంగా సింగరేణి అధికారుల నిరాహార దీక్షల శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ సింగరేణిలో అటు కార్మికులు, ఇటు అధికారులు ఇద్దరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే పే రివిజన్, పీఆర్పీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిసారీ తమ హక్కుల కోసం, బకాయిల కోసం అధికారులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. సంస్థ రెగ్యులర్ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం లేకుండా ఒక నిర్దిష్ట విధానాన్ని తీసుకురావాలని, అప్పుడే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి అధికారులు, రాష్ట్రం వచ్చాక కూడా తమ సమస్యలపై రోడ్డెక్కాల్సి రావడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కవిత విమర్శించారు. పీఆర్పీ అమలు విషయమై ఇప్పటికే తమ హెచ్ఎంఎస్ నేత రియాజ్ అధికారులకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి పే రివిజన్, పీఆర్పీ సహా



కార్మికుల, అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి రియాజ్, మాజీ మంత్రి బోడ జనార్ధన్ , భద్రాద్రి జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జిలు వీరన్న పవన్ నాయక్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసన్న, మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీలత, జనరల్ సెక్రటరీ రమేష్, టీ ఆర్ఎస్ నాయకులు కార్తీక్, జీవన్, మోబిన్, సాయి లతో పాటు పెద్ద ఎత్తున టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10:**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులు విస్సవజ్జుల యామిని దుర్గ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, సొంత ఇంటి కలను సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వర్తక సంఘం వేడుకలు

**- సభ్యుల సహకారంతో సమస్యల పరిష్కారం**

**- అధ్యక్షుడు సురేష్**

**పినపాక, ప్రభాతవార్త, జూలై 10:**

మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లో వర్తక సంఘం అధ్యక్షుడిగా గుండు సురేష్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంఘం ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్తక సంఘ సభ్యులు, వ్యాపారులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై అధ్యక్షుడు సురేష్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో వర్తక సంఘం అభివృద్ధికి సభ్యులంతా అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అధికారులతో సమన్వయం, వ్యాపారుల హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో వర్తక సంఘం చురుకుగా పాల్గొనడం వంటి అంశాల్లో అందరి సహకారంతో ముందుకు సాగగలిగామని తెలిపారు. వ్యాపారుల ఐక్యతే సంఘానికి



బలమని అన్నారు. భవిష్యత్తులో సంఘాన్ని మరింత బలోపేతం చేసి వ్యాపారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వ్యాపారి సమస్యను సంఘం సమస్యగానే భావించి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పలువురు వర్తక సంఘ సభ్యులు మాట్లాడుతూ, అధ్యక్షుడు సురేష్ నాయకత్వంలో సంఘం మరింత చురుకుగా పనిచేస్తోందని కొనియాడారు. వ్యాపారుల మధ్య ఐక్యత పెంపొందించడం, అవసరమైన సందర్భాల్లో వారికి అండగా నిలవడం వంటి కార్యక్రమాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ వేడుకల్లో సంఘ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, వర్తకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చేతి పుణ్య ఫలమే నేడు ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు

**- సీతారామ ప్రాజెక్టును విమర్శించిన వారే నీళ్లు చల్లుకుంటున్నారు**

**- కెసిఆర్ కలల స్వప్నం సీతారామ ప్రాజెక్టు**

**- ఎలినినో కాదు దాని బాబొచ్చినా ఏం ఫరక్ పడదు**

**- సీతారామాతో సాగునీటి జలాల స్వప్నం సాకారం**

**- మారెళ్ళపాడు జాప్యం కాంగ్రెస్ పుణ్యమే**

**- మంత్రులకు ఖమ్మం జిల్లా మీద ఉన్న చిత్తశుద్ధి భద్రాద్రి జిల్లా మీద లేదు**

**- బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సంచలన వ్యాఖ్యలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 10:**

అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్టు మొదటి పంపు హౌస్ ను, మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులను భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సందర్శించారు. పంపు హౌస్ వద్ద మొదటి పంపు నుండి మోటార్ల ద్వారా కెనాల్ లోకి ఎగిసిపడుతున్న గోదావరి జల ప్రవాహాన్ని పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కాలువ వద్ద వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో పనులు లేక వలసలు బోయిన తెలంగాణలో సాగునీటికి, త్రాగునీటి కి కొదవ ఉండకూడదని తన మానస పుత్రిక అయిన కాళేశ్వరం తో పాటు సీతారామ ప్రాజెక్టు ను సీతమ్మసాగర్ వంటి ప్రాజెక్టు నిర్మించి పెద్ద ఎత్తున పంట పొలాలకు సాగును అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్టులు నిర్మించారని ఆయన అన్నారు. నేడు సీతారామ ఎత్తిపోతల పథకంతో ఎలినినో ప్రభావంతో కరువు కాటకాలతో అల్లాడుతున్న రైతాంగానికి జీవనధారగా గోదావరి జలాలు అందుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను విమర్శించిన వారే నేడు కెసిఆర్ చేతి పుణ్యఫలం వల్ల ఆ ప్రాజెక్టు ల ద్వారా తరలించబడుతున్న గోదావరి జలాలను నెత్తిన జల్లుకుంటున్నారని, పోటీపడి సాగు జలాలను తమ ప్రాంతాలకు తరలించకపోతున్నారన్నారు. ఈ ప్రాజెక్టుల మూలంగా ఎలినినో కాదుకదా దాని బాబు లాంటి కరువు వచ్చినా రైతాంగానికి మాత్రం ఫరక్ పడదన్నారు. ఈ సాగునీటి ప్రాజెక్టు లు ఎంతో ముందు చూపుతో నిర్మించినవని, ఈ రాష్ట్రంలో కరువు కాటకాలు ఏర్పడ్డా స్థానికంగా గోదావరి నది నీరు లేకపోయినా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో గోదావరిలో నీటి లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రాజెక్టులు



నెలకొల్పటం జరిగిందని దానిలో భాగమే ఈ సీతారామ ప్రాజెక్టు అని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా నేడు రైతుల సాగు భూములకు సాగునీరు నేడు అందుతుందని, కరువు ప్రభలుతున్న కష్టకాలంలో అందిన సాగునీటి బొట్టు బొట్టులో రైతులు కేసీఆర్ ను చూసుకుంటున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ నల్గొండ జిల్లాలకు కూడా సాగునీరందించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు నిర్మించబడిందని 98 శాతం పనులు గత ప్రభుత్వంలో పూర్తయినా గాని మిగిలిన రెండు శాతం పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేయట్లేదని వారు విమర్శించారు. స్థానికంగా ప్రాజెక్టు నిర్మించిన భద్రాద్రి జిల్లా తో పాటు పినపాక నియోజకవర్గం లో స్థానిక రైతాంగానికి సాగునీరందించే లక్ష్యంతో 420 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన మారేళ్లపాడు ప్రాజెక్టును ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పట్టించుకున్న పాపాన పోలేదని, మారెళ్ళ పాడు ప్రాజెక్టు జాప్యం కాంగ్రెస్ పుణ్యమేనని, మంత్రులకు ముఖ్యమంత్రి కి ఖమ్మం జిల్లా పై ఉన్న చిత్తశుద్ధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై లేదని ఆయన విమర్శించారు. మారెళ్ళ పాడు ను త్వరగా పూర్తి చేసి వచ్చే నెలలో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరందించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు, మర్రి సంధ్య, కొర్సా అలివేలు, కల్లేటి నాగమణి, తాటి వెంకటలక్ష్మి ౣ, ముండ్రు రామకృష్ణ, కొండ్రు సోమయ్య, సున్నం రాంబాబు, లకవత్ రామారావు, ఉపసర్పంచ్ లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విజయవంతమైన విద్యాసంస్థల బంద్

**- పెండింగ్ బకాయిల విడుదల, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థి సంఘాల డిమాండ్**

ఇల్లందు అర్బన్, జూలై 10, ప్రభాతవార్త:



విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఇల్లందు మండల కేంద్రంతో పాటు చల్లసముద్రం కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్, భారత విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకుడు కిషోర్, జిల్లా నాయకుడు రణధీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యారంగానికి సంబంధించిన హామీలు మాత్రమే ఇస్తోందని, కానీ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైందన్నారు. ఇప్పటికీ రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం




ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మరోవైపు వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే చర్యలు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పునఃప్రారంభించాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మండల విద్యాధికారుల స్థానంలో శాశ్వత మండల విద్యాధికారులను నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, బోధనేతర ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం కల్పించడం సరికాదని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రజా పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, హేమంత్, చందు, చరణ్, హిమశ్రీతో పాటు పలువురు విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**- ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్‌గా తగ్గిస్తే ఉద్యమం తప్పదు**

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**

**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈనపల్లి పవన్ సాయి**

అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 10;



రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అశ్వాపురం మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిరక్ష     ్యల్ల చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టినట్టు వివరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీఫ్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు ఈనపల్లి సిద్ధార్థ, గద్దల వినయ్, ఈనపల్లి గణేష్, పడిదల నిఖిల్, సంజయ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండలం దాసు తండా గ్రామపంచాయతీ లో పర్యటించి సింగ్యతండా, లచ్య తండా, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ప్రారంభోత్సవాలు పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్ సర్పంచ్ చందర్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ నాయకులు ఈది గణేష్ భానోత్ రమేష్ పుణ్య లక్ష్మయ్య పోషాలు లాలు ఈశ్వర్ గణేష్ శేఖర్ సర్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ నాగన్నకు నాగన్న పాటకు మరణం లేదు

**- దోపిడీ పాలక ప్రభుత్వంపై ఎక్కుపెట్టిన తుపాకీ నాగన్న పాట**

**- న్యూడెమోక్రసీ పోచారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాగన్నకు ఘనంగా నివాళి**

ఇల్లెందు అర్బన్, జూలై10, ప్రభాతవార్త :

అరుణోదయ నాగన్న, నాగన్న పాట కు మరణం లేదని, భారతదేశం లో దోపిడీ, పిడన, అణిచివేత ఉన్నంత వరకు నాగన్న పాట ఉంటుందని, పాలక ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన తుపాకీ లాంటిది నాగన్న పాటలు అని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్రకమిటీసభ్యుడుమోతిలాల్ అన్నారు. ఇల్లందు మండలంపోచారంపంచాయతీ లో అరుణోదయ నాగన్న కు శుక్రవారం నివాళులు అర్పించి సంతాప కార్యక్రమం న్యూడెమోక్రసీ పోచారం కార్యదర్శి తుడుం శ్రీను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్, బోయితండా మాజీ సర్పంచ్ సంతు, పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, పోచారం ఉప సర్పంచ్ కోడిపాపయ్యలుమాట్లాడుతూఖమ్మంజిల్లా, తిరుమలయ పాలెం మండలం




రాజారాం గ్రామానికి చెందిన నాగన్న 2వ తరగతివరకుచదువుకున్నాడని, చిన్నతనం నుండే కుల వివక్ష, ధనిక, పేదల మధ్య తేడా ని గమనించాడని, పేదలు అంతరాలు, దోపిడీ, పిడన లేని ఒక నూతన సమాజంకోసంపరితపించాడని, ధాని కోసం తన జీవితం ని త్యాగం చేసాడని, పేదల రాజ్యం కోసం పోరాడి విప్లవ ఉద్యమం లో నెలకొరిగిన అడవి అన్నల పాటలను ఆలపించాడని, దున్నేవ్వికి భూమి కావాలని, మహిళా లపై జరుగుతున్న అత్యాచారం పై, వరకట్నం వేధింపులు, సారా ఉద్యమం పై, నిరక్ష్యరాస్యత, నిరుద్యోగం రైతులు గురించి అనేక పట్టాలు రాసాడని అన్నారు, ప్రభుత్వం అరుణోదయ నాగన్న పై అనేక కేసులు పెట్టిన, హింసించిన, జైలు లో నిర్బంధించిన తన పాటను ఆపలేదని అన్నారు. నాగన్న కు, నాగన్న పాటకు మరణం లేదని, ప్రజల హృదయాల లో ఎప్పటికి నిలిచి ఉంటాడు అని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు వార్డ్ సభ్యుడు భూక్యా లక్ష్మ్, ఏ ఐ కే ఎం ఎస్ పోచారం అధ్యక్షుడు లక్ష్మ, రాంబాబు, ఖానీ, వెంకట్రాం, భూక్యా సురేష్, చందావత్ బాలు, రాంజీ , హతిరం, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రేగా

అశ్వాపురం, ప్రభాతవార్త జూలై 10;

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష     ్యంగా అశ్వాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్ఠం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, అశ్వాపురంలో బీఆర్ఎస్ కార్యకలాపాలకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని నాయకులు



పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం నాయకులు

### మెరుగైన వసతులు కల్పించాలి: మచ్చా వెంకటేశ్వర్లు

*అశ్వారావుపేట రూరల్, జూలై 10 (ప్రభాతవార్త):*

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు నేతృత్వంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య తో కలిసి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మోనికతో సమావేశమైన



నాయకులు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర విభాగం, తల్లి శిశు విభాగం, డయాలసిస్ కేంద్రం, పురుషులు, మహిళల వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులు, క్షతగాత్రులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ గ్రామాల్లో క్రమం తప్పకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఖాళీగా ఉన్న వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సౌకర్యాల కొరత, వైద్యులు, సిబ్బంది లోటుపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బి చిరంజీవి, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, తగరం నిర్మల, గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావు, కుంజ మురళి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

*అశ్వారావుపేట అర్బన్, జూలై 10 (ప్రభాతవార్త):*

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అశ్వారావుపేటలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. అశ్వారావుపేట పట్టణ పరిధిలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా అశ్వారావుపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ ప్రకటించి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరించడం బాధాకరమైన విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఎఐటియుసి నాయకులు అబ్బాస్, విద్యార్థి సంఘం నాయకులు ప్రసాద్, కృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

*దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త):*

అంగన్వాడి టీచర్స్, సహాయకుల సమస్యలు పరిష్కరించాలని, 45వ ఐఎల్‌సి సిఫార్సుల మేరకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ డిమాండ్స్ డే సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ హేమసత్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా



ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహారం లోపం తగ్గించడంలో అంగన్వాడీలు కృషి ప్రశంసనీయమని అన్నారు. ఐ సి డి ఎస్ లో పదవి విరమణ పొందిన టీచర్స్ హెల్పర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. అంగన్వాడి సెంటర్లో చిన్నారులను అంటిపెట్టుకొని ఉండే టీచర్లకు బిఎల్ఒ డ్యూటీలు అప్పగించడం దారుణమని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు, అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు సూరమ్మ, జయ, జ్యోతి, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

*దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త):*

మండలం పట్వారిగూడెం గ్రామపంచాయతీ లోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం లోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ లో భాగంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి, ఆదాయం పెంచుకోవడం, పరిశుభ్ర గ్రామం గా మార్చుకోవడం, నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచుకోవడంపైన శిక్షణ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా గౌరవ



పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, డి ఆర్ డి ఓ విద్యా చందన, డిపిఒ అనూష, సీఈఓ నాగలక్ష్మి, నియోజకవర్గం అన్ని మండలాల ఎంపిడిఒలు, ఎంపిఒలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా పసుమర్తి రామభద్రం

*దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త):*

దమ్మపేట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పసుమర్తి రామభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వాసవీ క్లబ్ కార్యాలయంలో ఎన్నిక జరగగా సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో రెండోసారి అధ్యక్షుడిగా రామభద్రం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ప్రతి ఒక్కరు ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్నే కాకుండా అందరి సమస్యలను బాధ్యతగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛతా సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. కాగా తనను రెండోసారి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై ఆయన పేరుపేరునా అందరికి ధన్యవాదాలు తెలిపారు.






## అక్రమ కేసులు ఖండించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

*దమ్మపేట రూరల్ జూలై 10 (ప్రభాతవార్త):*

స్థానిక న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్‌పై దమ్మపేట పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఖమ్మం, హైదరాబాద్ నుంచి దమ్మపేటకు విచ్చేసిన ఆ సంఘ నాయకులు, బాధితుడికి మద్దతు



ప్రకటించారు.పేద రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం భవాని కృష్ణ యాదవ్ చేస్తున్న న్యాయ పోరాటానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేకూరే వరకు వారికి అండగా ఉంటామని, భూ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో రైతులు చేపట్టే ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన కార్యక్రమాలకు తాము పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైతే ఈ అంశాన్ని హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్లేందుకు సిద్ధమని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు .కార్యక్రమంలో సీపీఎం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కొలికపోగు శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొల్లి సత్యనారాయణ, ఏదునూతల శ్రీనివాసరావు, జలసూత్రం శివరాం ప్రసాద్, జక్కంపూడి నాగేశ్వరరావు, ఉడతానేని శ్రీనివాసరావు, మారం సతీష్, దర్గా వాలి, అరుణ తదితరులతో పాటు దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అశోక్ లేయలాండ్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తాటి

*దమ్మపేట రూరల్ జూలై 10 (ప్రభాతవార్త):*

హైదరాబాద్‌లోని గుండ్ల పోచంపల్లి ప్రాంతంలో గణ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ రామకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ లేయలాండ్ సర్వీస్ సెంటర్‌ను అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు నిర్వాహకులు రామకృష్ణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆధునిక సౌకర్యాలతో ప్రారంభమైన ఈ అశోక్ లేయలాండ్ సర్వీస్ సెంటర్ వాహనదారులకు నాణ్యమైన సేవలు అందించి సంస్థ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.అనంతరం గణ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ రామకృష్ణ తాటి వెంకటేశ్వర్లు ను శాలువాతో ఘనంగా సన్మానించి, సీతారామచంద్ర స్వామివారి మెమెంటోను అందజేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతు ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గ నుంచి 60 వేల మంది

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ జూలై 10 (ప్రభాతవార్త)

చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గ నుంచి 60 వేల మంది తరలి వెళ్ళినట్లు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వైరాలో బస్సులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ శుక్రవారం సూడ చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, హస్తకాల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ తో కలిసి జెండా ఊపి బస్సులను




ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాసు నాయక్ మాట్లాడుతూ రైతు కోసం రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రైతులుఎక్కడ ఇబ్బంది పడకుండా అన్ని విధాల ఆదుకునే అందుకే ప్రభుత్వం ముందుకు వచ్చిందని. ఏ రైతు కూడా ఎక్కడ కష్టపడకుండా చూడడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 60000 మంది తరలి వెళ్ళినారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ గంగారావు,కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, పమ్మీ అశోక్, చెరుకూరి కిరణ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ,మగడాల మంజుల, వీరంశెట్టి సీతారాములు, వడ్డే నారాయణ మల్లు రామకృష్ణ , జవ్వాజి నాగరాజు, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో 9వ వార్డు నుండి ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లిన ప్రజలు

వైరా టౌన్ జూలై 10 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ 9వ వార్డు నుండి మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బస్సులో తరలి వెళ్తున్న ప్రజలతో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, మెప్మా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మరియు కాంగ్రెస్ పట్టణ నాయకుడు చెరుకూరి కిరణ్ మహిళలతో బస్సులు ఎక్కే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కట్ల సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు రైతు ఆశీర్వాద సభకు వైరా మున్సిపాలిటీ 9 వార్డు నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లడం జరిగిందని, ఈ ఆశీర్వాద సభకు పాల్గొనేందుకు మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీలతో మహిళలకు ఎంతో సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని నియోజకవర్గంలో రాందాస్ నాయక్ అభివృద్ధికి సైతం ప్రజల ఆకర్షితులైతున్నారని కట్ల సంతోష్ ప్రేమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త :

సీఎం రేవంత్ రెడ్డిరైతు ఆశీర్వాద సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండలం నుండి 73 బస్సులలో, కార్లలో, ఆటోలు,ట్రాలీలలో దాదాపు 5,000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తరలించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ల సారధ్యంలో 15 రోజుల ముందు నుండి సన్నాహక సభలు, కాంగ్రెస్ పార్టీ హయాంలో రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారాలు నిర్వహించి సమావేశాలు పెట్టించడం జరిగిందని, అందుకే భారీ ఎత్తున శ్రేణుల కదలిక జరిగిందని, మరొకసారి కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని రుజువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.తారా దేవి,ఏఈవోలు, ఏపిఎం వెంకట రామారావు,సెర్ప్ అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, సర్పంచ్ ధరావత్ అనురాధ,మాజీ ఎంపీపీ ఎం.సరిరాం నాయక్, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్,మొగిలి శ్రీను,మేకపోతుల సాయన్న, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, పార్టీ గ్రామ అధ్యక్షులు,కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు తదితరులు భారీగా పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి పోస్టల్ భీమా పైకం అందుచేత

కారేపల్లి జూలై 11 ప్రభాతవార్త

కారేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన చింతల వజ్రం కారేపల్లి



పోస్టాఫీస్ లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంది. ఆమె ఇటీవల మృతి చెందటంతో ఆర్పీఎల్ఐ పాలసీ క్లెయిమ్ మొత్తం రూ. 2,19,000/ నామినీ అయిన మృతురాలి భర్త చింతల శ్రీను కు సబ్ పోస్ట్ మాస్టర్ కే. ప్రశాంత్, ఏజెంట్ ఎండీ. రియాజ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా అనేక సేవలు అందించటం జరుగుతుందన్నారు. అనేక పొదుపు పథకాలు,భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు పోస్టల్ శాఖ ద్వారా పారదర్శకంగా అమలు జరుగుతున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను ఆధునికరించాలి...

**కనీస మౌలిక సదుపాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి**

**ఖాళీగా ఉపాధ్యాయ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి**

**పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**

**ప్రభుత్వ పాఠశాల కళాశాలలు సంపూర్ణ బంద్**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం.**

వైరా టౌన్ జులై 10 (ప్రభాత వార్త)

ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నవి చెట్టి ఆకాష్ సాయిప్రభుత్వం డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా కారేపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పిం చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉంద న్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ మరియు లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని అయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను కళాశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు.శిథిలావస్థకు చేరుకున్న భవనాలు స్థానంలో సొంత భవనాలు నిర్మించి గురుకుల సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారుప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్రవ్యాప్తంగా 10, వేల కోట్ల పైచిలుకు పెండింగ్ బకాయలను తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారి హెచ్చరించారు ఈ బంద్ కు సహకరించిన విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులకు మేధావులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో. సుకుమార్ పవన్ వెంకటనారాయణ గోపి చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు



# రైతు భరోసా సభకు భారీగా తరలి వెళ్ళిన ప్రజలు...

**- 500 బస్సుల్లో సీఎం సభకు తరలిన రైతులు...**

**- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :





ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున రైతులు కార్యకర్తలు నాయకులు ఆర్టీసీ బస్సుల, ప్రైవేటు బస్సులు, వాహనాల్లో, భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, ఏం సూ రు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల నుండి రైతులతో బయలుదేరుతున్న ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. పై మండలాల నుంచి దాదాపు 500 బస్సులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద బహిరంగ సభకు బయలుదేరి వెళ్ళగా, పై మండలాల నుంచి బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో, దాదాపు 20వేల మంది ఒక సత్తుపల్లి నియోజకవర్గం నుండి బయలుదేరి వెళ్ళటం జరిగింది. పై మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, పలు మండల పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున ఈ సభకు జన సమీకరణ చేశారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి కాకుండా అదనంగా కొత్తగూడెం , ఇల్లెందు, డిపో బస్సులు నుండి కూడా ఇక్కడ నుండి వెళ్ళటం జరిగింది. బహిరంగ సభలకు వెళ్లిన రైతులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పులిహార ప్యాకెట్లను, మంచినీటి బాటిల్స్ ను అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలి వెళ్లారు.

# జిఎం ఆఫీస్ వద్ద కోల్ మైన్స్ ఆఫీసర్స్ రిలే నిరాహార దీక్షలు...

**- సింగరేణి బీసీ అసోసియేషన్ సంఘీభావం...**

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త: సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ మెయిన్ గేటు ముందు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి విజయవంతంగా 12వ రోజుకు చేరుకున్నాయి. అధికారుల దీర్ఘకాలిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేస్తూఈదీక్షలనుకొనసాగిస్తున్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు సింగరేణి బీసీ అసోసియేషన్ సంఘం, వెహికల్ డ్రైవర్స్, లు సంఘీభావం తెలిపారు.ముఖ్యంగా అధికారుల జీతాలలో అప్‌గ్రేడేషన్ ప్రక్రియను చేపట్టాలని, అలాగే వారి జీవితంలో భాగమైన పీఆర్‌పీ చెల్లింపులను వెంటనే సాధించుకోవాలనే ప్రధాన డిమాండ్లతో అధికారులు ఈ నిరసన




కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన రిలే నిరాహార దీక్షా కార్యక్రమంలో క్రింది అధికారులు పాల్గొని తమ మద్దతును తెలిపారు. బుడగం రామకృష్ణ (ఎస్ ఓ ఎం కిష్టారం ఓసి)ఎస్. గోవిందు (అడిషనల్ మేనేజర్, జెవిఆర్ ఓసి)జి. పూర్ణచంద్రరావు (డిప్యూటీ ఎస్ఈ, జెవిఆర్ ఓసి)తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఈ పోరాటంఇలాగేకొనసాగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# స్వాతంత్ర ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడింది కమ్యూనిస్టులే

పెనుబల్లి, జులై 10, ప్రభాతవార్త:

స్వాతంత్ర ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడింది కమ్యూనిస్టులే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు అన్నారు. శుక్రవారం వి ఎం బంజర్ లోని చలమాల సూర్యనారాయణ భవన్లో రెండో రోజు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణం పని పద్ధతులు తరగతిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు బోధించారు. కార్మిక వర్గ ప్రయోజనం కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాల శ్రామికుల ప్రయోజనాల కోసం పోరాడుతుంది అన్నారు. బూర్జువ పార్టీలు పెట్టుబడిదారులు భూస్వాములకు ధనిక వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తాయని ఇందుకు భిన్నంగా కమ్యూనిస్టులు పనిచేస్తారని




వివరించారు. అణిచివేత విధానాలను తట్టుకొని ప్రతిఘటించే శక్తుల చేతుల్లో ఆయుధమే కమ్యూనిస్టు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నాయకులు చిట్టి మోదుల కృష్ణయ్య, కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, కొలికి పోగు సర్వేశ్వరరావు, చావా రమేష్, చలమాల నరసింహారావు, చిమట విశ్వనాథం పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకులకు కృతజ్ఞతలు, అభినందనలు: మంత్రి తుమ్మల

కల్లూరు, జులై 10, ప్రభాతవార్త:

చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ తెలంగాణ చరిత్రలోనే ఒక్క మైలు రాయి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సభను విజయవంతం చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకులకు, జిల్లా శాసనసభ్యులు అందరికీ మంత్రి తుమ్మల తన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆశీర్వాద సభకు హాజరైన తెలంగాణ ప్రజలకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులకు మంత్రి తుమ్మల అభినందనలు తెలియజేశారు.

# రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన రైతులు

పెనుబల్లి, జులై 10, ప్రభాతవార్త :

ౖంతు ఆశీర్వాద భారీ బహిరంగ సభకు పెనుబల్లి మండలం నుండి భారీగా శుక్రవారం తరలి వెళ్లారు. పెనుబల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీల నుండి మహిళలు, రైతులు,యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 40 కి పైగా బస్సులలో సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లారు. సభకు బయలుదేరిన వారికి ఆహార పానీయాలు సిద్ధం చేసి అసౌకర్యం కలగకుండా గ్రామాలలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా సభకు తరలి వెళుతున్న పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభకు మండలం నుండి స్వచ్ఛందంగా ప్రజలు తరలి రావడం సంతోషంగా ఉందని అన్నారు. రైతు ఆశీర్వాద సభతో ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను నేరుగా రైతు అకౌంట్లోకి జమ చేయడం ఖమ్మం జిల్లా వాసులుగా తమకు గర్వంగా ఉందని అన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వారు వివరించారు.




# జనక్ ప్రసాద్ పట్టుదల - భవిష్యత్తుకు భరోసా..

**- సత్తుపల్లి బ్లాక్-3ను సింగరేణి సంస్థకే కేటాయించాలి**

**- ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు...**

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త:






సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిరంతర కృషి, పట్టుదల ఫలితంగానే తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించే ప్రక్రియ వేగం పుంజుకుందని సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు శుక్రవారం పత్రికలకు తెలిపారు.తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బొగ్గు శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి , జనక్ ప్రసాద్ పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించే దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.అదేవిధంగా, సత్తుపల్లి బ్లాక్-3ను కూడా సింగరేణి సంస్థకే కేటాయించాలని బి. కోటేశ్వరరావు కోరారు. ఈ బ్లాక్‌ను కూడా సింగరేణికి అప్పగిస్తే సత్తుపల్లి ప్రాంత అభివృద్ధితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.బొగ్గు బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణి సంస్థ విస్తరణకు, బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు, కార్మికుల ఉపాధి భద్రతకు సంస్థ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని ఆయనఅభిప్రాయపడ్డారు.కార్మికుల సంక్షేమం, సింగరేణి అభివృద్ధి, భవిష్యత్ తరాల ఉపాధి భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు జనక్ ప్రసాద్ అని కోటేశ్వరరావు కొనియాడారు.

# రైతు ఆశీర్వాద సభను ఘన విజయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు**

కల్లూరు, జులై 10, ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభను కల్లూరు మండలం నుండి ఘన విజయం చేసిన ప్రతి రైతు సోదరులకు, ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అభిమాన కార్యకర్తలకు మరియు సభ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి అపూర్వ సహకారం, విశేష స్పందనతో రైతు ఆశీర్వాద సభ విజయవంతమై, రైతు సంక్షేమ పట్ల మనందరి నిబద్ధతను మరోసారి చాటి చెప్పింది అని,. రైతు అభ్యున్నతే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉత్సాహం కొనసాగాలని ఆకాంక్షిస్తూ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

# రైతు ఆశీర్వాద సభకు కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు

**ఏదులాపురం నుంచి ఉత్సాహంగా బయలుదేరిన రైతులు, కార్యకర్తలు**

**చింతకాని సభకు జై కాంగ్రెస్.. జై శ్రీనన్న.. జై రేవంతన్న నినాదాలతో ర్యాలీ**

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :*

మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలంలో శుక్రవారం నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు ఏదులాపురం మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లాయి. రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని సభ విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు.ఏదులాపురం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, నాయుడుపేట కాంగ్రెస్ నాయకుడు బోయిన సాయి ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతబట్టి "జై కాంగ్రెస్", "జై శ్రీనన్న", "జై రేవంతన్న" అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా సాగారు. అనంతరం వాహనాల ద్వారా చింతకాని సభా ప్రాంగణానికి బయలుదేరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతు ఆశీర్వాద సభ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో విశేష ఉత్సాహం కనిపించింది. పార్టీ జెండాలతో గ్రామమంతా సందడిగా మారింది. సభకు వెళ్లే వాహనాలను పార్టీ జెండాలు, బ్యానర్లతో అలంకరించారు. మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందని, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనిచేస్తోందని నాయకులు తెలిపారు. రైతు సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ నాయకులు, వార్డు సభ్యులు, రైతు నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లాడ మండలం నుండి 104 బస్సులో జనం తరలింపు..

*తల్లాడ జులై 10 :ప్రభాతవార్త*

చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగిన సీఎం బహిరంగ సభకు శుక్రవారం తల్లాడ మండలం నుండి 104 బస్సుల్లో డ్వాక్రా మహిళలతో




పాటు రైతులు తరలి వెళ్లారు 27 గ్రామపంచాయతీ నుండి 77 బస్సుల్లో స్వయం సహాయక సభ్యులు 27 బస్సుల్లో రైతులతో పాటు కార్యకర్తలు తరలి వెళ్లారు రెండు మూడు రోజుల నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి తోపాటు మండల నాయకులు గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు కార్యక్రమం విజయవంతం కోసం చేసిన కృషి ఫలించింది శనివారం కూడా కొండ బాల తల్లడ వచ్చి జండా ఊపారు అలాగే ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఎండి తాజుద్దీన్లు గ్రామాల్లో తిరిగి డ్వాక్రా మహిళలని రైతులని చైతన్యపరిచారు

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ జులై 10 ప్రభాతవార్త*

తల్లాడ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9:30 నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈఈ రాయల ప్రసాద్ తెలిపారు తల్లాడ సబ్స్టేషన్ పరిధిలోని రెండు గంటలపాటు సరఫరా నిలిపియడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

*కూసుమంచి, జూలై 10(ప్రభాతవార్త ) :*

కూసుమంచి పరిసర గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా సరఫరాకు అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మత్తుల కారణంగా కూసుమంచి టౌన్ లో, తుర్కగూడెం ఫీడర్, గంగ బండ తండా ఫీడర్, ధర్మ తండా లీడర్, మంచినీటి సరఫరా ఫీడర్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లీడర్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఆయా ప్రాంతాలలోని వినియోగదారులు రైతులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. అంతరాయం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం సరఫరా యధాతధంగా పునరుద్ధరించబడుతుందని తెలియజేశారు.

# మద్దులపల్లి లో ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తి

**కొనసాగుతున్న స్వీకరణ, డిజిటలైజేషన్ సర్వేలో పాల్గొన్న**

**సర్పంచ్, ఉప సర్పంచ్,గ్రామస్తులు, బిఆర్ఎస్ శ్రేణులు**

*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ పూర్తి అయింది.ఇంటింటికి



ఇచ్చిన ఫారాలను ఓటర్లు నింపిన తర్వాత వారి నుండి బి ఎల్ వో లు అట్టి పారాలను సేకరిస్తూ డిజిటలైజేషన్ చేస్తున్నారు.ఎస్ ఐ ఆర్ సర్వేలో సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఎల్ఏ లు కాట్రాల రాంబాబు, సామ మోహన్ రెడ్డి,బిఎల్ఓ సరూప, సంతోష్,కడారి సైదులు,ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం పాల్గొన్నారు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పంచాయతీలో పారదర్శకంగా, విజయవంతంగా జరిగేందుకు వారు కృషి చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన మిషన్ భగీరథ లైన్మెన్ దేవేండ్ల కొండ రోజా కుమారుడు పవన్ సాయి వసంత వివాహ రిసెప్షన్ శుక్రవారం ముచ్చర్ల లక్ష్మీ ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ సంద ర్భంగా నూతన వధూ వరులను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు, కాంట్రాక్టర్ ఎల్లమద్ది రమేష్, మిషన్ భగీరథ సిబ్బంది చల్లా లక్ష ్మయ్య, బత్తుల మల్లయ్య, తమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎర్రబోయిన కృష్ణయ్య, కనికరపు వినయ్, కనికరపు సంపత్, బొరిగోర్ల వెంకటేశ్వర్లు, చిల్ల కోటే శ్వరరావు, వాంకుడోత్ శ్రీకాంత్, దొంగల పవన్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.






# రైతు ఆశీర్వాద సభకు భారీగా బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

*నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

మధిర నియోజకవర్గం పరిధి లోని చింతకాని మండలంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు శుక్రవారం కోనాయిగూడెం గ్రామం నుంచి రైతులు,



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. గ్రామ కాంగ్రెస్ నాయకురాలు తిగుళ్ల భవాని ఆధ్వర్యంలో జై కాంగ్రెస్, జై శ్రీనన్న, జై రేవంతన్న అంటూ వారు నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి నవీన్, కాంగ్రెస్ నాయకులు కర్ల అశోక్, కుమ్మరి నాగమణి, కొమ్మినేని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు తరలిన లాల్ సింగ్ తండా సర్పంచ్ పార్వతిక

*కూసుమంచి, జూలై 10 (ప్రభాతవార్త ) :*

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామం వద్ద శుక్రవారం నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండా సర్పంచ్ భూక్య సావిత్రి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామం నుంచి మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్వతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఈ ప్రజా పాలన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతో ఇందిరమ్మ రాజ్యం వెలసిల్లుతుందని అన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాలలో వర్షాకాలం పంట సాయంగా రైతు భరోసా జమైందని రైతు భరోసా జమ అయిన కారణంగా రైతులంతా ఆనందంగా సాగు ప్రారంభించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతాం

**ఎన్‌మైనస్, పబ్లిక్ హాలిడేస్ నష్టాలపై కార్మికులకు క్షమాప**

**డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం**

**మణుగూరు ఏరియాలో పీకే ఓసీపీ2 గని వద్ద కార్మికుల సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత**



మణుగూరు, ప్రభాతవార్త, జులై 10: సింగరేణి సంస్థను, కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె శుక్రవారం బాయి బాట కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకే ఓసీపీ2 గని వద్ద సింగరేణి కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న కవిత... అనంతరం మాట్లాడుతూ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, కేంద్ర వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ఉందని తాము ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే పోలీసులు తొలగించడాన్ని ఆమె తప్పుపట్టారు. పోలీసులు ప్రజాస్వామ్య దేశమన్న సోయి మరిచి, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్‌మైనస్, పబ్లిక్ హాలిడేస్ నిర్ణయాల వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని భావించామని, కాని దీనివల్ల ఏటా కార్మికులు రూ. 2.5 లక్షలు నష్టపోతున్నారని తెలిసిందని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో కార్మికులకు క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించిన ఆమె, భవిష్యత్తులో కచ్చితంగా ఈ తప్పులను సరిదిద్దుతామని, గతంలో ఉన్న పాత విధానాన్నే అమలు చేసేలా మాట ఇస్తున్నానని హామీ ఇచ్చారు. గతంలో రష్యాలో వాన పడితే ఇక్కడ కమ్యూనిస్టులు గొడుగు పట్టేవాళ్ల అనే సామెత ఉండేది. కానీ ఇప్పుడు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం లేబర్ చట్టాలను మార్చేస్తున్నా, గల్లీలో ఉన్న కమ్యూనిస్టులు నోరు మెదపడం లేదు అని విమర్శించారు. యూనియన్లు, కార్మిక హక్కులు అంతరించిపోతున్నా వారు పట్టించుకోవడం లేదని, కానీ హెచ్ఎంఎస్ నేత రియాజ్ మాత్రం కార్మికుల కోసం సింహంలా పోరాడుతున్నారని కొనియాడారు. సింగరేణిలో కొత్త గనులు రాకపోయినా 3 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న తేదీనే ప్రామాణికంగా తీసుకుని వయస్సుతో సంబంధం లేకుండా రిటైర్మెంట్ దశలో ఉన్నవారి పిల్లలకు ఉద్యోగాలివ్వాలని అన్నారు. తాము హైదరాబాద్‌లో సింగరేణి భవన్ ముట్టడిస్తేనే మెడికల్ బోర్డు పెట్టారని అన్నారు. 2 వేల మంది దరఖాస్తు చేస్తే కేవలం 54 మందిని పరిశీలించి, నలుగురికే ఉద్యోగాలిచ్చారని, నెలకు రెండుసార్లు బోర్డు నిర్వహించకపోతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతాం అన్నారు. 3 వేల మంది అలియాస్ పేర్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా, విజిలెన్స్ కేసులను ఎత్తివేసి వెంటనే ఉద్యోగాలను ప్రాసెస్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగానికి చదువుతో సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ. 54 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీలోనైనా ఆందోళనలు చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి 17 గనులు కేటాయించాల్సి ఉంటే, కేవలం ఒక్క గని మాత్రమే ఇచ్చిందని.. మిగిలినవన్నీ సింగరేణికే దక్కేలా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఐటీ లో పెర్క్స్ మినహాయింపును తొలగించడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోందని, దీనిపై అవసరమైతే ఢిల్లీలో కూడా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అండర్ గ్రౌండ్ మైన్లను ఓపెన్ చేసి సంస్థను బతికించాలని, కార్మికుల సేఫ్టీ విషయంలో మేనేజ్‌మెంట్ చెలగాటం ఆడవద్దని కవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి రియాజ్, మాజీ మంత్రి బోడ జనార్ధన్ , భద్రాద్రి జిల్లా టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జిలు వీరన్న పవన్ నాయక్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసన్న, మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీలత, జనరల్ సెక్రటరీ రమేష్, టీ ఆర్ఎస్ నాయకులు కార్తీక్, జీవన్, మోబిన్, సాయి లతో పాటు పెద్ద ఎత్తున టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికై బాధ్యతగా కృషి చేయాలి



**సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలి**



లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

లక్ష్మీదేవిపల్లి, జులై 10 (ప్రభాతవార్త): వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ను వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచనలు చేశారు.సీఈఐఆర్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీని పరిశీలించి వాటి భద్రత,నిర్వాహన పై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సైలు అఖిల, రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.



# పోడు పేరుతో అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్**

**మద్దుకూరులోని అటవీ ప్లాంటేషన్ పరిశీలించిన డిఎఫ్.వో**

చండ్రుగొండ, ప్రభాతవార్త

చండ్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు శివారులోని అటవీ ప్లాంటేషన్ ను డీఎఫ్.వో (జిల్లా అటవీశాఖ అధికారి) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్లాంటేషన్ లో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం మొక్కల ఎదుగుదల, సంరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అడవులను నరికినా జంతువులను వేటాడినా ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేసారు. అలాంటి దోషులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ భూముల్లోకి చొరబడి చెట్లు నరకడం, పోడు పేరిట అడవులను ధ్వంసం చేయడం, వన్యప్రాణుల వేట పేరుతో జంతువులను వేటాడటం, ఉచ్చులు బిగించడం లేదా విద్యుత్ తీగలను అమర్చడం వంటివి చేస్తే ఫారెస్ట్ యాక్ట్ కింద కఠినమైన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తామన్నారు. అలాగే అటవీ ప్రాంతాలలో అక్రమ రవాణాను నిరోధించడానికి అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కే తేజస్విని, డిప్యూటీ రేంజర్ కే లక్ష్మీపతి, సెక్షన్ ఆఫీసర్ బీట్ ఆఫీసర్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు

**డిప్యూటీ సీఎం కోరికకు సీఎం గ్రీన్ సిగ్నల్**

**ఇంజనీరింగ్ కళాశాల హామీ నెరవేర్చిన భట్టి**

మధిర జూలై 10 ప్రభాతవార్త



మధిర నియోజకవర్గ కేంద్రానికి ఇంజనీరింగ్ కళాశాలను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరిక మేరకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషికి తోడుగా మధిరలో కళాశాల కోసం చేసిన విన్నపానికి తక్షణమే స్పందించారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానని, ప్రత్యేకించి విద్య వైద్య రంగాలు మౌలిక సదుపాయాల కల్పన పట్ల ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా డిప్యూటీ సీఎం ఈ ప్రాంత విద్యార్థులకు యువతకు ఉన్నత సాంకేతిక విద్యను అందించే లక్ష్యంతో ఇప్పటికే నూతనంగా అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ ను , జవహర్ నాలెడ్జ్ సెంటర్ ను ఐటీ హబ్బు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలకు ఆమోదయోగ్యం లభించిన సంగతి తెలిసిందే. క్రమంలోనే ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం మంజూరు ఇవ్వడంతో ఈ ప్రాంత విద్యార్థులకు యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందు ఉండడంతో నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు యువత ప్రత్యేకించి తల్లిదండ్రులు ఈ ప్రాంత విద్యావంతులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.